VISALAANDHRA Phone 5301 ఉదయం ★ ★ Regd No. H 201

విశాలాంధ్ర

సంపుటి 18. సంచిక 159] విజయవాడ 7—9—1968 శనివారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఎజంటు ద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44 00	....	రు. 58 00
6 నెలలకు	రు. 22 00	....	రు. 29-00
3 నెలలకు	రు. 11 25	....	రు. 14-50
1 నెలకు	రు. 3-75	....	రు. 5-00

పత్రికా ఉద్యోగుల నిరాహారదీక్ష

బొంబాయిలో అయిదవ దళంచే ప్రారంభం

బొంబాయి, సెప్టెంబరు 6

బొంబాయిలో మృతయోధుల స్మారక స్తూపంవద్ద 50 మంది గల వార్తా పత్రికా ఉద్యోగుల అయిదవ దళం నేడు నిరాహారదీక్ష ప్రారంభించింది.

నేడుగల 6 వ రోజు పత్రికా ఉద్యోగుల సమ్మె కొనసాగుతున్నది.

వేతన నిర్ణయంతో జాతీయ లేబర్ కమీషన్‌కు ప్రసక్తే లేదు

ఆ నివేదికకై ఎదురు చూడాలనటం అర్థరహితమని శ్రీ డాంగే ఖండన

సమస్యను తప్పుదోవ పట్టించేందుకు హోంమంత్రి చావన్ యత్నిస్తున్నాడని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

వేతన నిర్ణాయక సమస్య జాతీయ లేబర్ కమిషన్ పరిశీలనాంశాలలో లేనే లేదు అలాంటిది ఆ కమిషన్ నివేదిక వెలువడిన పిమ్మట గాని ఈ విషయమై నిర్ణయం చేయడం సాధ్యం కాదని చావన్ చెప్పటం సమస్యను తప్పు దోవను పట్టించేందుకే నని" ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి, జాతీయ లేబరు కమిషన్‌లో సభ్యుడు ఐన శ్రీ ఎస్. ఏ. డాంగే నేడొక ప్రకటనలో స్పష్టంచేశారు.

డాంగే చేసిన ప్రకటన యిలావుంది:

"జాతీయ లేబర్ కమిషన్ ముందు ఈ సమస్య ఉన్నదేమిటంటే, కేంద్రప్రభుత్వ ఉద్యోగులు కనీస వేతనం డిమాండును పరిశీలించటానికి తమకు వీలౌతాదని చావన్ తన ప్రకటనలో వాపించారు.

జాతీయ లేబర్ కమిషన్, పేరును చావన్ ప్రస్తావించారు గనుక ఆ కమిషన్‌లో సభ్యుడనైన నేను ఒక విషయం స్పష్టం చేయక తప్పదు. కేంద్ర ఉద్యోగుల కనీస వేతనం సమస్యకాని, లేక యితర వేతనాల సమస్యగాని, లేక మరే యితర కార్మికుల వేతన సమస్యగాని జాతీయ లేబర్ కమిషన్ పరిశీలనాంశాలలో లేవు. ఏ రంగంలో, ఏ పరిశ్రమలో కార్మికులకు ఎంతెంత జీతాలు యివ్వాలో తేల్చవలసిన పని జాతీయ లేబర్ కమిషన్‌కు లేదు.

ద్వివక్ష ఒప్పందాలు, సామిగ్రామిక ట్రిబ్యునల్ తప్పులు, సమ్మతి తీర్పులు, వగైరా వద్దతులు స్వాధీనాలనే వేతన నిర్ణాయక కార్యక్రమంలో కోత్యం చేసుకోవేందుకు లేబర్ కమిషన్‌ను నియమించలేదు. అందువల్ల హోంమంత్రి ప్రకటన ప్రజలను కేవలం ప్రక్కదోవ పట్టించేదిగా వుందని అనకతప్పదు.

జగజీవనరాం హామీ

జాతీయ లేబర్‌కమిషన్ ఏర్పాటుకు ఏ. ఐ. టి. యు. సి. ఆమోదించేటప్పుడు అందులో

(మిగతా 2 వ పేజీలో)

హుజూరాబాద్‌లో ఆకలి యాత్ర

తహశీల్‌దార్‌కు మెమోరాండం సమర్పణ

కరీంనగర్, సెప్టెంబరు 5

హుజూరాబాద్ తాలూకా కేంద్రంలో వేలాది ప్రజలు ఆకలియాత్రలో తహశీల్‌దారు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా ఒక సభ ఏర్పాటు చేయబడింది. ఆ సభకు శ్రీయుతులు వెంకటరామారావు, లక్ష్మీ నారాయణ, రాజకీయ రంగరాజయ్యలు మాట్లాడుతూ యీ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, చౌక డిపోలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మెదక్, నల్గొండ జిల్లాల్లో ఆకలి యాత్రలు సన్నాహాలు

హైదరాబాద్, సెప్టెంబరు 6

ఈ క్రింది పేర్కొనిన ప్రాంతాల్లో ఆయా తేదీల్లో ఆకలి యాత్రలు జరుగనున్నాయి.

మెదక్ జిల్లాలో

సెప్టెంబరు 10 వ తేదీన రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు నాయకత్వాన నర్సాపూర్‌లో 11 వ తేదీన శ్రీమతి ఆరుట్ల కమలాదేవి నాయకత్వాన నంగారెడ్డిలో, మెదక్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎ. గురవారెడ్డి నాయకత్వాన మెదక్‌లో, మెదక్ జిల్లా కిసాన్ సభ కార్యదర్శి శ్రీ మైముద్దిన్ నాయకత్వాన జహీరాబాద్‌లో, గజ్వేల్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఏ. మల్లారెడ్డి నాయకత్వాన గజ్వేల్‌లో ఆకలి యాత్రలు జరుగుతాయి.

నల్గొండ జిల్లాలో

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి ఆరుట్ల రామచంద్రారెడ్డి నాయకత్వాన 10 వ తేదీన దేవరకొండలో, 11 వ తేదీన చింతపల్లి, రామన్నపేటలో, హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రామకోటేశ్వరరావు నాయకత్వాన 11 వ తేదీన హుజూర్ నగర్‌లో ఆకలియాత్రలు జరుగుతాయి.

రెవెన్యూ మంత్రి పర్యటన

సెప్టెంబరు 12 వ తేదీన రెవెన్యూ మంత్రి శ్రీ వి. రాజు నల్గొండలో పర్యటిస్తారు. ఆ సందర్భంలో కమ్యూనిస్టుపార్టి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం తరపున రెవెన్యూ మంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించనున్నారు. శ్రీయుతులు రామచంద్రారెడ్డి, ఎ. లక్ష్మీనరసింహారెడ్డి, ధర్మభిక్షం కె. రామచంద్రారెడ్డిల నాయకత్వాన విజ్ఞాపన పత్రం సమర్పించబడుతుంది.

కరువు పనుల్లో కూడా పక్షపాతం!

నల్గొండ, సెప్టెంబరు 6

కరువు సహాయక పనులలో కూడా పక్షపాత బుద్ధితో కాంగ్రెసు కేంద్రాలకు ప్రత్యేక పనులు మంజూరు చేస్తున్నదని దేవరకొండ తాలూకా డుర్యనాయక్ తండా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. నారాయణరావు ప్రకటించారు.

పత్రికలకు విడుదలనేసిన ప్రకటనలో ఆయన ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

కాంగ్రెస్ నాయకులు, సమితి అధ్యక్షులు మల్లారెడ్డి, శాసన సభ్యులు గోవర్ధనరెడ్డిలతో దేవరకొండ తహసీల్దారు సమావేశమై పల్లలలో కాంగ్రెస్ కేంద్రాలను మాత్రమే ఖియ్యం షాపు, సుంకేటాయింపులను మంజూరు చేయటమే కాకుండా ఎంపికయిన హెడ్ వాచర్స్‌లలోనూ పక్షపాతం చూపుతున్నారు.

తక్కా పని దినాల ఎంపికలోనూ ఇదే విధంగా పాటిస్తున్నది. ఖియ్యం అమ్మకం దాన్లు కూడా పక్షపాత బుద్ధితోనే జరుగుతున్నాయి. ఈ తర్కలు అసలే కరువుతో బాధపడుతున్న ప్రజలలో తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నవి.

కరువు సహాయక తర్కల విషయమై తాసిల్దారు విధానాలను నేను విరసిస్తున్నాను. ఆతడిపై తగు తర్క తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

నాల్గవ ప్రణాళికకు కేంద్ర సాయం

ఈనెల 13 న నిర్ణయించబడుతుందని గాడ్గిల్

హైదరాబాద్, సెప్టెంబరు 6

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రాలకు కేంద్ర సహాయం విషయం సెప్టెంబరు 13 న జాతీయ అభివృద్ధిమండలి ముఖ్యమంత్రుల కమిటీ సమావేశంలో నిర్ణయించబడుతుందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ గాడ్గిల్ నేడిక్కడ చెప్పారు.

సహాయ విధానం ఒకసారి నిర్ణయింపబడినట్లయితే అది ప్రణాళికా కాలమంతటా తప్పనిసరిగా అమలు జరపబడాల్సిందే నన్నారాయన.

రాష్ట్ర అంతర్ వనరుల విషయంపై భవిష్యత్ పంచవర్ష ప్రణాళికలు ఆధారపడి ఉంటాయని ఆయన చెప్పారు.

డాక్టర్ గాడ్గిల్ నిన్న యిక్కడికి వచ్చారు. ఆయన ముఖ్యమంత్రితోను, మంత్రివర్గ సభ్యులతోను, కార్యదర్శితోను వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతోను తర్పులు జరిపారు.

తక్కువ తలసరి ఆదాయంగల రాష్ట్రాలకు కేంద్ర సహాయం హెచ్చుగానిచ్చి ప్రాంతీయ అసమానతలను తొలగించాలని జాతీయ అభివృద్ధి మండలికి సూచనలు అందాయని గాడ్గిల్ తెప్పారు.

రాష్ట్రాలలో ప్రత్యేక పరిస్థితులలో కరువు, పారిశ్రామిక వెనుకబాటుతనం మొదలగునాటివి ఇచ్చుకుగాను 10 శాతం కేటాయించాలని కూడా మండలికి సూచన వచ్చింది.

ప్రాంతీయ అసమానతలకు కారణాల విషయమై రిజర్వుబ్యాంకు సూచనలను కూడా మండలి పరిశీలించగలదన్నారు.

ప్రతి రాష్ట్రంలోను కేంద్రం నెలకొల్పే సహాయ సంస్థలు, పారిశ్రామికాభివృద్ధి ఆర్థికసంస్థ, కేంద్రపంగ ప్రాజెక్టుల నిర్మాణ ప్రదేశాలు మొదలైనవాటి వివరాలు మండలి ముందు ఉంచబడుతాయి.

వ్యక్తిగతంగా రాష్ట్రాల ప్రణాళికలు వారికి ఉన్నట్లు వనరుల ప్రాతిపదికపైన హెచ్చుగా ఆధారపడి ఉంటాయి.

కేంద్రసహాయం మొత్తం నాల్గవ ప్రణాళిక అంతటికి కలిసి ఒకేసారి మొదటే ఇవ్వబడుతుంది. వార్షిక ప్రాతిపదికపై అదిచ్చేదీ లేదు.

రాష్ట్రాలు స్థానికవనరులను అవసరాలనుబట్టి నేటికి ప్రాధాన్యత ఇవ్వాలిసిన విషయాన్ని తమంతటతామే నిర్ణయించుకోనేం. దుకుగాను, ప్రణాళిక సంఘం తనతో క్యాన్ని కొంతమేర నడపించుకుంటుంది భవిష్యత్ ప్రణాళికలో వనరులు పెంచేందుకు దర్పంలో ఆంధ్ర ప్రభుత్వం వ్యక్తపరచిన ఉత్సాహాన్ని ఆయన మెచ్చుకున్నారు.

రెండు ముఖ్యమైన సమస్యలను ఆంధ్ర ప్రభుత్వం తన దృష్టికి తెచ్చిందని ఆయన అన్నారు.

బ్యాంకులను జాతీయం చేయటం మధ్య నిషేధాన్ని రద్దుచేయటం వల్ల అదనపు విధుల నమకూరవన్నారు.

అక్షర, అనావృష్టిమూలంగా గత కొద్ది సంవత్సరాలుగా ఇంజనీర్లకు విరుద్యోగం ఏర్పడిందనీ పారిశ్రామిక వేగం తగ్గిందనీ అన్నారు

కేంద్రం నుండి రిగ్గులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

ఆంధ్రప్రదేశ్‌లో విస్తారమైన ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రతరావృష్టివలన కలిగిన దుర్వృష్టి బాధలను తమిమార్తున్నారు. దుర్భరదైన్యం కరువుపరిస్థితులనుండి వారిని కాపాడేందుకుగాను కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖకు భారత భూగర్భ పరిశోధనశాఖకు, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్‌కు చెందిన రిగ్గులన్నింటిని ప్రోగువేసి ఆంధ్రప్రదేశ్‌కు పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌ను దారుణంగా పీడిస్తున్న సమస్యను, రిగ్గులను, గొట్టం బావులను త్రవ్వే యంత్రాంగాన్ని పంపడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తీర్చడానికి పూనుకోవడం కేంద్ర ప్రభుత్వంయొక్క తక్షణ బాధ్యత అని వ్యవసాయ కార్యదర్శి శ్రీ వి. శివరామ్ ఉద్ఘాటించాడు. మీహోడు రాష్ట్రంలో అనావృష్టి సమయంలో త్రవ్విన గొట్టపు బావులు గ్రామసీమల్లోని జనాలలో ఎంతగా, పంతోషాలను చేకూర్చాయో ఆయన ఉపన్యసించాడు.

ఢిల్లీగా, ఆంధ్రప్రదేశ్‌లోని అనావృష్టి బాధితప్రాంతాలను విమానం మీదనుండి భారతప్రధాని తిలకించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని తయారు చేస్తోంది.

కర్నూలు జిల్లాకు రిగ్గులను పనిచేయించే నిపుణుల రాక

కర్నూలు, సెప్టెంబరు 5

భారతభూగర్భ పరిశోధనశాఖకు చెందిన నిపుణులబృందం ఒకటి రాయలసీమ ప్రాంతంలోని కర్నూలుజిల్లాలో మంచినీటి బావుల జాలను శీఘ్రవంత మెరగేందుకు గాను త్వరలోనే యిక్కడకు రాబోతున్నట్లు అధికార వర్గాలద్వారా తెలియవస్తోంది.

ఆ దళం పర్యటనగానే రిగ్గుల పని ప్రారంభమవుతుందనీ, మంచినీటి కరువు తీవ్రంగావున్న కర్నూలుజిల్లా, దోనకొండ బేతంచెర్లలో నిపుణులబృందం పని ప్రారంభిస్తుందనీ తెలుస్తోంది. కర్నూలు, కోయిలకుంట్ల తాలూకాలకు చెందిన గ్రామాల్లోని మంచినీటి బావులను లోతు చేయడానికిగూడా రిగ్గులు ఉపయోగింపబడతాయని తెలుస్తోంది.

ఉస్మానియా స్వర్ణోత్సవాల ప్రచారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సందర్భంగా 1983 సెప్టెంబరు - అక్టోబరు మాసాల్లో హైదరాబాద్ జనరల్ పోస్టాఫీసులోను దాని ఉస్మానియా పోస్టాఫీసులోనూ సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 14 వరకు, వచ్చేపోయే ఉత్తరాలు వగైరాలమీద ఉత్సవాలకు సంబంధించిన పోస్టల్ ముద్రను వేస్తారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో లేఆఫ్

దుర్గాపూర్, సెప్టెంబరు 6

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో రోలింగ్ మిల్లులలో, లే ఆఫ్ ప్రకటించబడింది.

ఇందులో 4 వేల కార్మికులు పని చేస్తున్నారు.

పారిశ్రామిక వివాదాల తర్పం క్రింద లే ఆఫ్ నోటీసు జారీ చేయబడిందని దుర్గాపూర్ ఉక్కుకర్మాగారం అధికారులు నేడు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి కి చెందిన సంఘ, ఆయిల్ సిల్లార్ కార్మికులు సెప్టెంబరు 3 న అర్ధాంతరంగా సమ్మెను ప్రారంభించి ప్రధానమైన సంఘటనలను అపి వేయడం తన్మూలంగా మొత్తం రోలింగ్ మిల్లులు, తత్కారణ ఇతర విభాగాలు తల్లడిల్లి నీటినరవరా ఆగిపోయి నష్టం జరిగిన విషయం పాఠకులకు విదితమే.

కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సమావేశం

మరో 2 రోజులు పొడిగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

నేడు ఇక్కడ జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమావేశం సభ్యుల కోరిక ప్రకారం మరో రెండు రోజులపాటు పొడిగించబడింది.

జెక్ సమస్యపై సభ్యుల అభిప్రాయం ఏకరూపం కాకపోవటం వల్ల ఈ పొడిగింపు అవసరమైంది.

మొత్తం 147 సమితిసభ్యులలో 80 మంది సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెసువాదికారులో రు. 8 వేల బ్రాందీ

హైద్రాబాద్ నుండి వస్తుండగా విజయవాడలో పోలీసులచే పట్టివేత

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 6

హైదరాబాదు నుంచి వచ్చిన గోదావరి జిల్లాకు దాదాపు రు. 8 వేల విలువ గలిగిన బ్రాందీ, విస్కీ, బీరు సీసాలను దొంగతనంగా తీసుకెడుతున్న ఎంబాసిడర్ కారును నేటి ఉదయం యిక్కడ పోలీసులు పట్టుకున్నారు. ఈ కారు యజమాని భీమవరం మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షులు, ప్రముఖ కాంగ్రెసువాది ఐన శ్రీ గవర శ్రీమన్నారాయణ.

హైదరాబాదు నుంచి అందిన సమాచారాన్ని అనుసరించి నేటి ఉదయం యిక్కడ హైదరాబాదు రోడ్డులో కాపలాచేసి దొంగతనంగా బ్రాందీని తీసుకువస్తున్న కారును పోలీసులు వెంబడించారు. ఆ కారు డ్రైవరు కారును కొత్తపేటలోకి తీసుకువెళ్ళి ఒక చోట పారిపోయాడు. ఆ కారు నిండుగా వున్న మరొక యిద్దరు వ్యక్తులు కూడా పారిపోయారని తెలియవచ్చింది.

పోలీసులు ఆ కారును స్వాధీనం చేసుకొని పోలీసు కంట్రోలు రూంవద్ద అట్టిపెట్టారు. కారులో ఉన్న సుమారు 300 బ్రాందీ, విస్కీ సీసాలను స్వాధీనం చేసుకొని కంట్రోలు రూంలో పెట్టారు.

కారు యజమాని శ్రీ గవర శ్రీమన్నారాయణ కంట్రోల్ రూంకు వచ్చి, ఈ కారు తనదనీ, ఈ పడుకుతు తనకు సంబంధం లేదనీ, తన బంధువులను విడిచిపెట్టి రావలసిందిగా కారును హైదరాబాద్ పంపించారని పోలీసు అధికార్లకు తెలియజేశాడు. నేటి మధ్యాహ్నం 1 గంటకు పారిపోయిన కారు డ్రైవరు శ్రీయస్. పార్థసారథి రావుకు కారు యజమాని పోలీసులకు అప్పగించాడు.

హైదరాబాద్ నుంచి వచ్చిన గోదావరి జిల్లా తీసుకరంకు బ్రాందీ, విస్కీ, బీరు సీసాల దొంగ రవాణా విత్యం పెద్ద ఎత్తున జరుగుతున్నదని యిక్కడ చెప్పుకుంటున్నారు. ప్రతిరోజు చిన్నకార్లలో హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు, ప్రత్యేకించి పశ్చిమ జిల్లాలకు పెద్దయెత్తున బ్రాందీ సీసాల దొంగ రవాణా జరుగుతున్నదని మన బుక్కర్ వదంతిగా నున్నది.

వట్టివేళ్ల కారునెంబరు యం.యస్.యస్. 1508.

ఈ కేసును త్రైమాసికాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

స్వాజీలాండ్‌కు స్వాతంత్ర్యం

ఆఫ్రికా ఖండంలోని చివరి బ్రిటిష్ వలస

స్వాజీలాండ్, సెప్టెంబరు 6

ఆఫ్రికాలోని చివరివలస స్వాజీలాండ్‌కు బ్రిటన్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించింది.

స్వాజీలాండ్‌లో 65 ఎండ్ల బ్రిటిష్ పరిపాలన ఇంతటితో అంతమైంది. స్వాతంత్ర్యతన్ని బ్రిటన్ కామన్‌వెల్త్ కార్యదర్శి జార్జ్ థామసన్, రాజు సోబుజా II కు అందజేశారు.

ఆఫ్రికా ఖండంలో 300 సంవత్సరాల బ్రిటిష్ వలస పరిపాలన ఇంతటితో అంతమైంది.

స్వాజీలాండ్‌ను కామన్‌వెల్త్‌లో ఆహ్వానిస్తున్నట్లు బ్రిటిష్‌రాజీ పంపిన స్వాగత పత్రాన్ని ఆయన చదివారు.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవానికి 50,000 మంది స్వాజీపౌరులు హాజరైనారు.

స్వాజీలాండ్ విస్తీర్ణం 6,704 చదరపు మైళ్ళు జనాభా 20,00,000. 3201 మంది యూరప్ జాతీయులుకూడా ఇందులో వున్నారు.

మాస్కో గుర్తింపు

స్వాజీలాండ్‌ను మాస్కో నేడు గుర్తించింది. స్వాజీలాండ్‌తో దౌత్యసంబంధాలు ఏర్పడుచు తనేందుకు సంసిద్ధతను తెలిపింది.

భారత ప్రధాని శుభాకాంక్షలు

స్వాజీలాండ్ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధి స్వాజీలాండ్ ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. ఉభయ దేశాల మధ్య స్నేహ సహకారాలు అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను తమ సందేశంలో తెలిపారు.

కామన్వెల్తు సదస్సుకు శ్రీ ముర్తాజీ

ఈనెల 23 న పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

కామన్వెల్తు సమావేశానికి హాజరయ్యేవిధంగా ఉపప్రధాని శ్రీ మూర్జీ ఈ నెల 23 న ఇక్కడి నుండి బయలు దేరుతారు.

లండన్‌లో 25, 26 తేదీలలో ఈ సమావేశం జరుగుతుంది.

లండన్ నుండి 27 వ తేదీన బయలుదేరి సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 4 వ తేదీ వరకు వాషింగ్టన్‌లో జరుగనున్న ప్రపంచ బ్యాంకు సమావేశంలో పాల్గొంటారు.

భారత్‌కు 277 కోట్ల ఆస్ట్రేలియా అప్పు

కొలంబో ప్రణాళిక క్రింద ముట్టినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

కొలంబో ప్రణాళిక క్రింద గత జూన్ 30 వ తేదీ వరకు ఆస్ట్రేలియా భారతకు రు. 276, 700, 200 సాయం చేసింది.

ఇందులో రు. 243, 810, 520 ఆర్థిక అభివృద్ధికి మిగతా రుణ ఆస్ట్రేలియాలో భారత్ పర్యాటకులు, నిపుణులు శిక్షణకై అప్పు చేయబడింది.

ఈ ప్రణాళిక ఆరంభంలోకి వచ్చిన గత 18 సంవత్సరాలలో 884 భారతీయులు శిక్షణ పొందారు.

జమ్మూకు రైల్వే సౌకర్యాలు

జమ్మూ, సెప్టెంబరు 6

నాల్గవ ప్రణాళికాంతం వరకు జమ్మూ పట్టణంలో మిగతా దేశానికి రైల్వేసంబంధం ఏర్పడుతుంది.

ఇందు నిమిత్తం ప్రస్తుత రైల్వే బడ్జెటులో రు. 12 కోట్లు కేటాయించబడ్డాయి.

భారత్ - దక్షిణ కొరియా చర్చలు

ఆర్థిక సహకారం విషయమై

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

టూ.చిన్-పాక్ నాయకత్వాన భారత దేశం వచ్చిన దక్షిణ కొరియా ఆర్థికవ్యవహారాల మంత్రి శ్రీ మూర్జీదేశాయి తోను, వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్ తోను, కొరియా ప్రతినిధులను స్థానం చేయుటకు అభిలషిస్తున్న కొంతమంది పారిశ్రామికవేత్తల ప్రతినిధి వర్గం తోను విడివిడిగా చర్చలు జరిపింది.

అక్టోబరు 3 వ వారంలో సియోల్‌లో జరుగనున్న కొలంబో ప్రణాళిక సమావేశసంయుక్త సమావేశంలో చర్చించ దగినవి భారత - కొరియాల ఆర్థిక వ్యవహారంపై కొరియా బృందం, ఉపప్రధానితో చర్చించబడినవి. సియోల్ సమావేశానికి హాజరయ్యే భారత ప్రతినిధివర్గంలో ఆర్థికశాఖ ప్రైవేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నాయకత్వం వహిస్తారు.

కొరియా పరిశ్రమల స్థాపనకు, విదేశీ సంస్థలనున్న బహుళ అవకాశాలను కొరియా ప్రతినిధివర్గం భారత్ పరిశ్రమపతుల వాణిజ్య బృందానికి వివరించినట్లు తెలుస్తుంది.

టర్బోరోటర్ పరీక్ష జయప్రదం

రామచంద్రాపురం భారీ విద్యుత్ కర్మాగారంలో

హైదరాబాదు, సెప్టెంబరు 5

22 ఉన్నలబువు 60,000 కిలోవాట్ల శక్తి వంతమైన టర్బోఆల్టర్‌నేటర్ రోటర్ వేగాన్ని 20 శాతం వరకు హెచ్చిస్తూ నిన్న ఇక్కడి రామచంద్రాపురం భారీ విద్యుత్ కర్మాగారం తన ప్రయోగాన్ని జయప్రదం గావించింది.

ఈ రోటరీ నియమిత వేగం నిమిషానికి 3000 చుట్లు తిరుగాలి. ఈ ప్రయోగం ద్వారా దాని వేగాన్ని నిమిషానికి 3600 చుట్లకు హెచ్చించడం జరిగింది.

ఇంతపెద్ద ఆకారంగల రోటరును పరీక్ష చేయడం మన దేశంలో ఇదే మొదటిసారి. ఈ రోటర్ హార్డ్‌వాగాన్ ప్రాజెక్టుకు సరఫరా చేయవలసివున్న టర్బోఎల్ భాగం.

జెక్ సమస్యపై చైనా యుగోస్లావ్‌ల వైఖరి

సోవియట్ సైనిక పత్రిక విమర్శ

మాస్కో, సెప్టెంబరు 6

జెక్‌లో జోక్యంపై చైనా యుగోస్లావియాల వైఖరి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలహీనపరచడానికి మాత్రమే దోహదపడుతుందని సోవియట్ సైనిక పత్రిక "రెడ్‌స్టార్" విమర్శించింది.

జెక్ నుండి తూర్పు జర్మనీ సైన్యాల ఉపసంహరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

జెక్ నుండి తూర్పు జర్మనీ సైన్యాలన్నీ ఉపసంహరించబడ్డాయని న్యూయార్క్ టైమ్స్ తెలిపింది.

దేశమంతటా క్షామ పీడితుల హాహాకారాలు:

2 కోట్ల మంది కరువుకు గురియైనట్టు కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

దేశంలో వివిధ రాష్ట్రాలలో క్షామపీడితులకి 2 కోట్ల మందికి పైగా ప్రజలుగురై అల్లాడుతున్నారని కేంద్ర ఆహారశాఖకు చేరిన తాజా సమాచారాలు తెలియచరిచాయి.

ఈ లెక్కలు ఎంతగానో వ్యత్యాసమైన వృష్టికి ఆంధ్రదేశపు 11 జిల్లాలలో 20 లక్షల మంది ప్రజలు కరువుకు గురైయ్యారని సమాచారం తెలిసింది. ఒరిస్సాలో 63 లక్షలు, బెంగాల్లో 56 లక్షలు, మైసూరులో 21½ లక్షలు, మహారాష్ట్రలో 20 లక్షల మంది ప్రజలు క్షామపీడితులు విశదాన్నిసారికి గురై అల్లాడుతున్నారు.

రాజస్థాన్‌లో లెక్కలు ఇంకా తేలకపోయినప్పటికీ 11 జిల్లాలలో కరువుపరిస్థితులు నెలకొని ఉన్నాయి.

పైగా మద్రాసు అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, నాగాలాండ్, గుజరాత్, రాష్ట్రాలలో కొన్నికొన్ని భాగాలలో ఇదే పరిస్థితులున్నాయి.

ఈ సంవత్సరంలో వాతావరణ పరిస్థితులువిచిత్రతరంగా కొన్నిరాష్ట్రాలు ఇదు కరువుపీడ, అటువరదనీ కూడా ఎదుర్కొంటున్నాయి.

వర్షపు బెంగాల్, అస్సాం, గుజరాత్, బీహార్‌లలో ఈ రెండు అనర్థకర పరిస్థితులూ ఏర్పడ్డాయి.

ఈరెండిటిమధ్యనుంచి ఇరిగేషనుపని పరిశీలన సభ్యం ఏర్పడింది. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ఇంకా ఎట్టి అందనాలు చెప్పలేదు.

సెప్టెంబరు 7 వ తేదీన ఎలా ఉంటాయో నని ఆదుర్దాతో కేంద్ర ఆహారశాఖ వేచి చూస్తోంది. ఇది న్యాయానికి సుంభవృష్టి సమకాలీన కాలం.

ఆంధ్ర, ఒరిస్సా, మైసూరు రాష్ట్రాలలో పర్యటించిన కేంద్ర అధ్యయన బృందాల సమాచారంపై ఈ మూడు రాష్ట్రాలకు కరువు పనుల నిమిత్తం కేంద్ర సహాయం మంజూరైంది. ఆంధ్రలో కరువు పనుల నిమిత్తం రు. 4½ కోట్లని కేంద్రం మంజూరు చేసింది ఇందులో 1½ కోట్లు మాత్రమే గ్రాంటు మిగిలినవి రుణం. రాష్ట్రంలో ఈ విధమైన ఖర్చుపై కేంద్రం నిధులించిన సీలింగ్ 5½ కోట్లు.

సీలింగ్‌ను 7 కోట్ల 8 లక్షలకు పెంచాలిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కాబట్టి ఇక్కడి అనవసరాలను లెక్కచేసేందుకుగాను మరొక కేంద్ర అధ్యయన బృందం రాష్ట్రానికి రానున్నది.

ఒరిస్సాలో కరువు పనుల నిమిత్తం ఖర్చు 4 కోట్ల 47 లక్షల రూపాయలకు సీలింగ్ విధిస్తూ కేంద్రం సమాచారం పంపింది. కరువు ప్రాంతాల వ్యవసాయదారులకు రుణాలిచ్చేందుకు ఒక కోటి రూపాయలుకూడా మంజూరు చేయబడ్డాయి.

మైసూరుకు 2 కోట్ల 13 లక్షల రూపాయల సీలింగ్ విధిస్తూ 50 లక్షల రైతులకు రుణాలకు కేటాయిస్తూ కేంద్రం తెలియపరిచింది.

విల్సన్ ఆర్థిక విధానాలకు బ్రిటిష్ కార్మికుల తిరస్కృతి

వేతన స్తంభన విధానాన్ని విరమించుకోవాలని బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ మహాసభ తీర్మానం

బ్లాక్‌పూల్, సెప్టెంబరు 6

విల్సన్ ప్రభుత్వం అవలంబించుతున్న వేతనాలు, ధరలు విధానాన్ని, బ్రిటన్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నేడు తిరస్కరించింది.

విల్సన్ ఆర్థిక విధానాలను తిరస్కరించే తీర్మానానికి అనుకూలంగా 67,48,000 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 10,22,000 వచ్చాయి.

విల్సన్ ప్రభుత్వం ప్రస్తుతం అనుసరించుతున్న ఆర్థిక విధానాన్ని వదులుకోవాలని మహాసభ కోరింది.

బహిరంగంగా వేతనాలపై ఆంక్షలు విధించుకోవాలని ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ తీర్మానాన్ని మహాసభ స్వల్ప ఓట్ల మెజారిటీతో ఆమోదించింది.

విల్సన్ ఆర్థిక విధానాన్ని తిరస్కరించే తీర్మానాన్ని 15లక్షలమంది రవాణాకార్మికులకు ప్రాతినిధ్యం వహించే యూనియన్ నాయకులు మహాసభ ముందుంచి, ప్రభుత్వ విధానాన్ని తూర్పార బడుతుంటే విల్సన్ మంత్రివర్గంలో కార్మికశాఖ, ఉత్పత్తులశాఖ మంత్రి అయిన బార్బరా కాసిల్ నిస్సహాయంగా చూస్తూ ప్రేక్షకుల స్థానంలో కూర్చొని వున్నారు.

మహాసభ ఆమోదించిన తీర్మానం విల్సన్‌కు మోరలపరాజయం కాగా, రవాణా కార్మికసంఘనాయకుడు ఫ్రాంక్ కుసిన్స్‌కు మరొక విజయంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

విల్సన్ అరికి విధానంతో విభేదిస్తూ 1966 జూలైలో కుసిన్స్ మంత్రి పదవికి రాజీనామా యిచ్చారు.

వేతనస్తంభనకు విరమణగా సెప్టెంబరు 29 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు 11లక్షలమందిఇంజనీరింగ్‌కార్మికులు నోటీసు యిచ్చారు. సమ్మెను విరమింపచేయటానికి కార్మిక మంత్రి నానాతంటాలుపడుతున్నారు. కాని ఫలితం కనిపించటంలేదు.

ఇంజనీరింగ్ కార్మిక సమ్మె ప్రారంభం అయితే విల్సన్ ప్రభుత్వానికి మరికొన్ని చిక్కులు తప్పవు.

15 కిలోల దొంగ బంగారం స్వాధీనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

పాలం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు వ్యక్తుల దగ్గర 15 కిలో గ్రాముల బంగారాన్ని నేడు సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

దానివిలువ దాదాపు 2 32,500రూపాయలు వుంటుంది. బాంబే - ఢిల్లీ విమానంనుండి వచ్చిన శ్రీమతి షాషీజైన్ (19) అమె బాబాయి ఎన్. కె. జైన్ (22) కలుసుకో అటూ ఇటూ తిరుగుతుండగా ఎక్సైజ్ అధికారులు అనుమానించారు.

సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు, శ్రీ లాల్‌చంద్ ఆహూజా, శ్రీ ఆర్. ఎ. అగర్‌వాల్ వారివద్ద వెయ్యి 1300 తులాల బంగారాన్ని పట్టుకున్నారు. వారివద్ద బంగారం విస్కిట్‌ల ఆకారంలో వుంది. అలాంటి విస్కిట్‌లు శ్రీమతి షాషి వద్దలో 30, జైన్‌వద్దలో 100 పట్టుబడ్డాయి.

ఆ అమ్మాయి స్థానిక స్త్రీల కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతుందనీ, ఆ యిద్దరూ కన్నడిగులకి తెలుకోబడ్డారనీ అధికారులు తెలిపారు.

వారిద్దరినీ అంతర్జాతీయ బంగారు దొంగ వ్యాపారం గ్యాంగులో సభ్యులుగా సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు అనుమానిస్తున్నారు.

ఆసియా దేశాలకు కార్మిక సంస్థ ఆర్థిక సహాయం

పెంచాల్సిందిగా హఫీ విజ్ఞప్తి

టోక్యో, సెప్టెంబరు 6

ప్రపంచ జనాభాలోనగం ఆసియాలోనే ఉన్నందున, ఆసియాదేశాలలో జనాభా రేటు హెచ్చుగాను, జాతీయాదాయం, ఉద్యోగ వనరులు చాలాతక్కువగా ఉన్నందున, అంతర్జాతీయ కార్మికసంస్థ ఆర్థిక సహాయాన్ని ఆసియాకు హెచ్చించాలని భారత కార్మికశాఖమంత్రి శ్రీ హఫీ నేడు విజ్ఞప్తి చేశారు.

అయన అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆసియాప్రాంత ఆరవ మహాసభలో ప్రసంగిస్తూ పైవిజ్ఞప్తిని గావించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "మిగిలిన ప్రాంతాలకు సంస్థ ఇచ్చే సహాయంతో పోల్చిచూస్తే ఆసియాకు ముడుతున్నది 20 శాతం (నవ వంతు) మాత్రమే, మిగిలిన వర్తమాన ప్రాంతాలఅవసరాలకూడా ముఖ్యమైన వైనప్పటికీ ఆసియాకుకూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిందే.

ఆసియా దేశాలలో సంయుక్తంగా కృషి పాటించి ఉండుకు అవసరమైన వనరులను ఇచ్చే విషయమై సంస్థ తీవ్రపరిశీలన గావిస్తుందని నేను ఆశిస్తున్నాను."

జౌళి కార్మికుల సార్వత్రిక సమ్మె

ఐక్య ట్రేడ్ యూనియన్ సంఘటన పిలుపు

కోయంబత్తూర్, సెప్టెంబరు 6

మద్రాసు రాష్ట్రంలో మూసివేయబడిన 25 జౌళి మిల్లులను తిరిగి తెరవించాల్సిందిగా డిమాండ్ చేస్తూ అక్టోబరు 3 నుండి జౌళి కార్మికుల సార్వత్రికసమ్మె జరపాల్సిందిగా జౌళిట్రేడ్‌యూనియన్ ఐక్యసంఘటన సమావేశం పిలుపునిచ్చింది.

ఈ సమావేశం యిక్కడ నిన్న రాత్రి జరిగింది.

మూసివేసిన జౌళిమిల్లులను తిరిగితెరిపిస్తామని మద్రాసు డి. ఎం. కె. ప్రభుత్వం ఇచ్చినవాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయిందని పైగా ఈ హామీ ఇచ్చిన అనంతరం కొన్ని జౌళిమిల్లులు మూసివేయ ఇష్టాయనీ పేర్కొంటూ మద్రాసు ప్రభుత్వ వైఖరిపట్ల తీవ్రఅసంతృప్తిని ప్రకటిస్తూ సమావేశం తీర్మానించింది.

ఈ ఐక్యసంఘటనలో కమ్యూనిస్టు, మార్క్సిస్టు, హెచ్. ఎం. ఎస్, స్వతంత్ర, తమిళనాడ్ జౌళి కార్మిక యూనియన్లు ఉన్నాయి.

డి. ఎం. కె. ట్రేడ్‌యూనియన్ సంఘటన సమావేశంలో పాల్గొనలేదు.

వానలకోసం మహారాష్ట్ర రైతుల ఎదురుతెన్నులు

బొంబాయి, సెప్టెంబరు 6

వర్షాభావం కారణంగా ఆందోళన చెందుతున్న మహారాష్ట్రకు చెందిన వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు రాష్ట్రంలో నార్లు జల్లాలా వద్దనియ్యి దేవా అంటూ ఆకాశంవంక తిలకిస్తూ వరుణదేవుని ప్రార్థన చేస్తున్నారు.

ఆగస్టు మాసారంభంనుండి కాస్తున్న ఎండలు, వీస్తున్న గాడ్పుల మూలంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పంటచేలు ఎండిపోతున్నాయి. రాబోయే కొద్దిరోజుల్లో వర్షం కురిస్తేనే ఆ చేలు తెన్నట్లు బ్రతుకుతాయి.

వ్యవసాయశాఖ డైరెక్టరయిన శ్రీ వైద్యా అనే సంవత్సరం మహారాష్ట్రలో పంటలు చాలాబాగున్నాయనీ, అయితే యీ అనావృష్టి, మూలంగా అని బాగా దెబ్బ తిన్నాయనీ, కొద్ది రోజుల్లో వర్షాలు కురవకపోతే పంటలు విశేషమైన నష్టం కలుగుతుందనీ చెప్పారు.

వర్షాభావం మూలంగా రాబోయంది నాట్లు కూడా ఆలస్యమై పోయాయనీ, కొన్ని ప్రాంతాల్లో బావులు ఎండిపోయి నందున మంచినీటి కొరత ఏర్పడిందనీ ఆయన చెప్పారు. చెరువులు, దొరువులు, బావులు ఎండిపోయినందున పశువులకు నీటి సమస్యలు ఉన్నచోట్ల కూడా అవి నిరుపయోగమై పోతున్నాయని కూడా శ్రీ వైద్యా అన్నారు.

ఒక్క వారం రోజుల్లోగా వర్షం కురవకపోతే రాష్ట్రంలో పరిస్థితులు విషమిస్తాయని వ్యవసాయశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

రాష్ట్రంలో అనావృష్టికి గురియైన అనేక జిల్లాలను, ప్రాంతాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని అధికారులు మహారాష్ట్ర ముఖ్యమంత్రికి మెమోరాండంను పంపించినట్లుకూడా ఆ ప్రతినిధి చెప్పారు. వర్షాభావం యిలాగే కొనసాగితే ఎక్కడగానో కొరత తీవ్రతరం కావచ్చునని కూడా ఆయన చెప్పారు.

గత రెండు మూడు రోజుల్లో రత్నగిరి, అహ్మద్‌నగర్, థిర్, బర్బని, నాందెడ్, వార్ధా జిల్లాల్లో 15 నుండి 21 మిల్లిమీటర్ల వర్షం కురిసిందనీ, అయితే, 14 జిల్లాల్లో ఒక్క వర్షపు చినుకు కూడా పడలేదనీ, మరో 20 రోజులాగితే అనావృష్టి యిలాగే కొనసాగితే పంటలు సర్వనాశనమవుతాయనీ కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

అరేబియన్ సముద్రంలో దుతువనం బలహీనంగా వున్నందునను, అది గుజరాత్ వంకకు పయనిస్తున్నందువల్లను మహారాష్ట్రకు వర్షపాత్తి అంతగా కలిసిందటం లేదని ఆయన చెప్పారు.

కొంకణ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాల్లో గత సంవత్సరపు వర్షపాతం కన్న యీ సంవత్సరపు వర్షపాతం చాలా తక్కువగా ఉందని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

బెజవాడ కాంగ్రెస్ అధ్యక్షుని రాజీనామా

బెజవాడ, సెప్టెంబరు 4

బెజవాడ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లోన్స్ మనెంబా-డిబట్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చారు.

ఈ విషయాన్ని నూతన సైనిక ప్రభుత్వ నాయకుడు కెప్టెన్ యన్.గుయెనె రేడియో ప్రకటన ద్వారా తెలియజేశారు.

అధ్యక్షుని ప్రాణానికి ఎటువంటి ప్రమాదం కల్గిందటోమని సైనిక నాయకుడు చెప్పారు.

గత ఆదివారంనుండి అధ్యక్షుడు గృహనిర్బంధంలో వున్నారు.

గత నెలరోజులో బెజవాడ్లీకాంగో అధ్యక్షుణ్ణి సైన్యం పదవీచ్యుతుణ్ణి గావించటం ఇది రెండవదఫా మొదటిదఫా అధ్యక్షుణ్ణి ఎదవీచ్యుతి గావించిన తర్వాత, ఆమోద యోగ్యమయిన నాయకుడు లభించక పోవటంలో, తిరిగి ఆయనే సైన్యం అధ్యక్షుణ్ణి గావించింది.

ఐరాస కార్యదర్శితో శ్రీ సంజీవరెడ్డి భేటీ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 4

లోక్‌సభస్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఊథాంట్‌ను కలుసుకున్నారు. ఐక్యరాజ్య సమితిలో భారత్ రాయబారియైన శ్రీ జి. పార్థసారథి, లోక్ సభ కార్యదర్శి కూడా శ్రీ రెడ్డితోబాటు శ్రీ ఊథాంట్‌ను దర్శించారు.

పెరూలో జరుగబోయే పార్లమెంటరీ యూనియన్ సమావేశానికి వెళ్తూ శ్రీ సంజీవరెడ్డి త్రోవలో నేడిక్కడ ఆగారు.

నిన్న రాత్రి శ్రీ పార్థసారథి యిచ్చిన విందులో శ్రీ రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. విందులో ఐక్య రాజ్య సమితిలోని వివిధ దేశాల దౌత్య ప్రతినిధులుకూడా పాల్గొన్నారు.

రష్యాలో తేలికైన 'ఖణు' రియాక్టర్ తయారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

మాస్కో నగర శాస్త్రవేత్త ఉపయోగార్థం ఒక 'అణు రియాక్టర్' రష్యాలో తయారు చేయబడిందని ఎ. పి. ఎస్. వార్తా సంస్థ వెల్లడించింది.

న్యూట్రాన్ల సహాయంతో పెద్దపెద్దరాళ్లను బద్దలుగొట్టి అందులోని బంగారం, రాగి, కోబాల్ట్ తదితర లోహాలను పరిశోధించటం యీ రియాక్టరు ఉపకరిస్తుంది.

వైద్య చికిత్సకై శ్రీ వి. వి. గిరి కొట్టక్కాల్ రాక

కొట్టక్కాల్, సెప్టెంబరు 6

కాలికట్ జిల్లాకు చెందిన కొట్టక్కాల్‌లోని ఆర్యవైద్య శాలలో చికిత్స పొందేందుకు ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. గిరి నేడిక్కడకు విచ్చేశారు.

ఆర్యవైద్యశాల ప్రధాన వైద్యులు శ్రీ యన్. వారియర్ శ్రీ గిరికి పరీక్ష చేశారు.

ఉపాధ్యక్షులకి ఒకరకమైన కీళ్ళనొప్పులతో బాధపడుతున్నారనీ, దాని నివారణకుగాను వీరికి ఒక నెలపాటైనా చికిత్స పొందాలనీ ఆయనకు ధారాచికిత్స ముదలైన నంప్రదాయ సిద్ధమైన ఆయుర్వేద వైద్య చికిత్సలు చెయ్యబడతాయనీ శ్రీ వారియర్ చెప్పారు.

ధారాచికిత్సలకు 14 రోజులు పడుతుందనీ దాని తరవాత మరో 14 రోజులు శ్రీ గిరి విశ్రాంతి తీసుకోవాలనీ, చికిత్సాకాలంలో శ్రీ గిరి సత్యం చెయ్యవలసి ఉండుందనీ, వచ్చేపోయే వారివల్ల సమయమేకూడా నిర్బంధ విధింపబడుతుందనీ శ్రీ వారియర్ చెప్పారు.

గిరి సతీమణి శ్రీమతి సరస్వతి, వారి కొడుకు యితర సిబ్బంది కూడా కొట్టక్కాల్‌కు శ్రీ గిరితోబాటు కలిసారు. వరకు ప్రత్యేక రైలులోను, అక్కడినుండి కొట్టక్కాల్‌కు ప్రత్యేక కార్లలోనూ వచ్చారు.

రైల్వే స్టేషనులో జిల్లా కలెక్టరు, తదితరులతో బాటు ఆర్యవైద్యశాల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. కె. వారియరు శ్రీ గిరికి స్వాగతం చెప్పారు.

కొట్టక్కాల్‌కు వెళ్ళే 8 మైళ్ళ దారిలో వేలాది మంది ప్రజలు ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

కొట్టక్కాల్ చేరగానే శ్రీ గిరి విశ్రాంతి లేకుండా ప్రసంగిస్తూ తా వింధకు పూర్వం ఆయుర్వేద మర్మస్థానాలు చేయించుకున్నానని, వాటివలన తనకు చాలా మేలు చేకూరిందనీ, తన విషయంలో యిప్పుడీ చికిత్స వ్యయంగా నిరూపించుకున్న నిర్బంధంవంటిదనీ చెప్పారు.

మెడికల్ సీట్లు లభించిన విద్యార్థుల జాబితా ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 6

ఆంధ్ర ప్రాంతంలోని వైద్య కళాశాలలో సీట్లు లభించిన విద్యార్థుల జాబితాను నేడు గుంటూరులో ప్రకటించినట్లు తెలుస్తున్నది.

ఈక్రింది జాబితా మాస్కులు ప్రాతిపదికపై విద్యార్థులకు సీట్లు యిచ్చారనితెలియవచ్చింది.

హెచ్. యస్. సి. ఉత్తీర్ణులైన షెడ్యూలు కులాల విద్యార్థులకు 57 శాతం మార్కులూ, పి. యు. సి విద్యార్థులకు 64 శాతం మార్కులు ప్రాతిపదికగా సీట్లు లభించాయి.

హెచ్. యస్. సి. ఉత్తీర్ణులైన షెడ్యూలు కులాల విద్యార్థులకు 41.50 శాతంమార్కులు, పి. యు. సి. విద్యార్థులకు 41.25 శాతం ప్రాతిపదికపై సీట్లు లభించాయి.

హెచ్. యస్. సి ఉత్తీర్ణులైన విద్యార్థులకు 71 శాతం మార్కులూ, పి. యు. సి. విద్యార్థులకు 74 శాతం మార్కులు ప్రాతిపదికగా సీట్లులభించాయి.

హెచ్. యస్. సి విద్యార్థులకు 77.5 శాతం మార్కులూ, పి.యు.సి. విద్యార్థులకు 77.5శాతం మార్కులూ కాపునూపూర్ విద్యార్థులకు 76, 75 శాతం మార్కులు ప్రాతిపదికగా సీట్లు లభించాయి. (వి. వి)

తమిళనాడ్ కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో కొట్లాట: కామరాజ్ వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా

మద్రాసు, సెప్టెంబరు 6

తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం వెలుపల ఈరోజు మధ్యాహ్నం రెండు కాంగ్రెస్ గ్రూపులమధ్య జరిగిన కొట్లాటలో ముగురు గాయపడ్డారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం తరువాత మాజీకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్ కార్యాలయం నుండి వెళ్తుండగా కొంతమంది కార్యాలయం వద్దకు వచ్చి కామరాజ్ వ్యతిరేక నినాదాలు యిచ్చారు. అందుకు మరికొందరు అభ్యంతరం చెప్పటంతో తగువు ప్రారంభం అయింది.

కార్యాలయం వెలుపల డ్యూటీలోవున్న పోలీసులు అక్కడికి చేరి జనాన్ని చెదరగొడుతూంటే కొట్లాటకునే కాంగ్రెస్ వాదులు కార్యాలయం ఆవరణలోకి వచ్చారు.

దాలాసేపు గందరగోళం ఏర్పడింది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. సుబ్రహ్మణ్యం కార్యాలయం బయటికి వచ్చి కొట్లాటకునే వారిని ఆపబోయారు కాని లాభంలేక పోయింది.

కార్యాలయం ఆవరణ బయట గేటును మూసివేయించారు. గాయపడిన వారిలో యిద్దరిని తక్షణ అస్పత్రికి పంపించారు. అంతసేపుకు సమావేశం అయిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానం చేస్తూ కాంగ్రెస్‌వాదులు తమ సమస్యలు విభేదాలు చర్చల్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని, హింసాంగ వాదోపవాదాలు తగవని అన్నది.

నెల్లూరు కళాశాల విద్యార్థుల సమ్మె నేడుకూడా కొనసాగింపు

నెల్లూరు, సెప్టెంబరు 5

స్థానిక వి. ఆర్. కళాశాల విద్యార్థులు, దాల్మియా సంస్థ శ్రీరంగరాజా విద్యార్థులు, నేడు కూడా సమ్మెను కొనసాగిస్తున్నారు.

వెంకటేశ్వర యూనివర్శిటీ, రిజిస్ట్రార్ సైన్ ఛాన్సలర్‌లు, తిరుపతి కళాశాల, నెల్లూరు జిల్లా విద్యార్థి ప్రతినిధుల మధ్య నిన్న సాయంత్రం జరిగిన చర్చలు విఫలమైనకారణంగా యీ రోజు సమ్మె కొనసాగుతోంది.

మాడిఫైడ్ రెగ్యులేషన్లను ఉపసంహరించవలసిందిగా విద్యార్థి ప్రతినిధులు చేసిన డిమాండును యూనివర్శిటీ అధికారులు అంగీకరించలేదు.

మార్కెట్, సెప్టెంబరు 5

స్విట్జర్లాండును సోవియట్ యూనియన్ గుర్తించిందని, ఆదేశంతో కొత్తగా రాయబారులను ఏర్పరచుకునేందుకు సోవియట్ యూనియన్ అంగీకరించినదని నేడు టాస్ ప్రకటించింది.

డాక్టర్ రాధాకృష్ణన్ 80 వ జన్మదినం

మద్రాస్, సెప్టెంబరు 5

భారత మాజీ అధ్యక్షులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 80 వ జన్మదినోత్సవం నేడు జరిగింది. ఈ సందర్భంగా, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల దినం జరిగింది.

ఉపాధ్యాయుల దినోత్సవాల కమిటీ సభ్యులు యీ ఉదయం శ్రీ రాధాకృష్ణన్‌ను ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. ఆయన సంతసించినట్లు తెలిసింది. సైనిక సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ డి. కపూర్‌సింగ్, తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఈ సందర్భంగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ డాక్టర్ రాధాకృష్ణన్‌ను అభినందిస్తూ, ఒక సందేశాన్ని పంపారు. ఆ సందేశంలో ఉపాధ్యక్షులుగా, తర్వాత అధ్యక్షులుగా, ఆయన భారతజాతి పొందిన కృషిని కొనియాడారు.

బీహార్‌లో అనావృష్టి

పాట్నా, సెప్టెంబరు 5

సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందిన బీహార్ మాజీ ఆర్థికమంత్రి శ్రీ కపిలదేవ్ సింగ్ నేడిక్కడ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో నేడున్నఅనావృష్టి పరిస్థితి యింకా కొంతకాలం కొనసాగితే తీవ్ర పరిణామాలతో సతమతమవ నాశనమై పోతుందని చెప్పాడు.

గత వర్షం రోజులలో వర్షం సరిగ్గా కురవకపోవడం మొక్కజొన్న మొదలైన పంటలు యిప్పటికే చాలా నష్టపడ్డాయి.

రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు పడక పోయినట్లయితే, తరిగే పరిస్థితులు నెదుర్కొనవలసి గానే విపత్తుదరి గాయక. తదితర కాలకు చెందిన అధికారులు సిద్ధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించాలని శ్రీ సింగ్ చెప్పాడు.

నవభారత్ టైర్సు ఎయిర్ కండిషన్డ్ షోరూం ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 6

నిన్న సాయంత్రం యిక్కడ నవభారత్ టైర్సు ఎయిర్ కండిషన్డ్ షో రూమును సీట్ టైర్స్ కంపెనీ సేల్స్ విభాగం జనరల్ మేనేజరు శ్రీ ఎ. పై. భాస్ ప్రారంభించారు.

నవభారత్ టైర్సు తరపున శ్రీ అడుసుమిల్లి రామచంద్రరావు స్వాగతవచనం పలికారు.

శ్రీ ఎ. పై. భాస్ మాట్లాడుతూ టైరు పరిశ్రమ ఎలా అభివృద్ధి చెందుతున్నదీ వివరించారు.

సీట్ టైర్సు కంపెనీ జిల్లా మేనేజరు శ్రీ గాంధీ ప్రసంగిస్తూ ప్రతిఏడాది టైర్లధరిమాండు పెరుగుతున్నదని, టైర్ల డిమాండును తీర్చడానికి సీట్ కంపెనీ కృషి చేస్తున్నదని అన్నారు.

ఈ ప్రారంభోత్సవానికి పట్టణంలో టైర్ల వ్యాపారస్తులు, పురప్రముఖులు విచ్చేశారు. ఈ సందర్భంగా అల్పాహార విందు జరిగింది. (వి. వి.)

టిక్కెట్టులేని ప్రయాణీకుల అనుమతి

విద్యార్థులసహకారం

హైదరాబాద్, సెప్టెంబరు 5

టిక్కెట్లులేకుండా ప్రయాణం చేయడం, రైళ్ళ గొలుసులు లాగడం లాంటి చర్యలను నిర్మూలించుటకై ఏర్పడిన ఉద్యమంలో దక్షిణ మధ్య రైల్వే విద్యార్థులు సహకారాన్ని ప్రారంభించింది.

రైల్వేలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక అలవాట్లను రూపుమాపుటకై విద్యార్థుల విలువైన సహకారానికై, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ ప్రధాన వాణిజ్య మేనేజరు శ్రీ జి. సి. లాహిరి విజ్ఞప్తి చేశారు.

అందువల్ల టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేవారినిపట్టుకొనుటకైనా, టిక్కెట్లుకొనకుండేలా నిబ్బందికి తోడ్పడుటకైనా విద్యార్థులు వలంటీర్లుగా తయారయ్యారు.

అలాంటి పరిస్థితులలో నిజాంనాదాద్ స్టేషనుపద్ద ఆగస్టు 31 వ తేదీన పరిశీలన నిబ్బందికి సహకరించారు. అదేవిధంగా రైల్వే నిబ్బందితో కలసి విద్యార్థులు, 252 టిక్కెట్లులేని ప్రయాణీకులను 46 లగేజీలేలను పట్టుకున్నారు

శ్రీ విద్యా ప్రాముఖ్యత త్రిగుణసేన్ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడిక్కడ మాట్లాడుతూ బాలురవిద్యకన్నా బాలికలవిద్యకు అధికతర ప్రాధాన్యం ఉందని ఒక బాలికను విద్యావంతురాలిని చేయటం ద్వారా మొత్తం కుటుంబాన్నంతనీ విద్యావంతులను చెయ్యగలగడమే అవుతుందనే కారణమని చెప్పారు.

ఊర్కెలాలోని సుబ్బలక్ష్మీ కళాశాల పారితోషికాల ప్రారంభోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన యీ విషయంచెప్పారు.

మానవజాతి శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగ పరచటానికి, గృహజీవితపరిధిని మరింత విస్తరించటానికి, మానవుని శీల నిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్ర దక్షతో నిర్వహించుటకు శ్రీమతి విద్య అత్యంత అవసరమని శ్రీ సేన్ చెప్పారు.

శ్రీ డాంగే బంధన

(1 వ పేజీ తరువాయి)

ఎ.బి.టి.యు.సి. ప్రతినిధిగా నేను చేరటానికి అంగీకరించినప్పుడు, అనాటి కార్మికమంత్రి శ్రీజగజీవన్‌రామ్ మాకుస్వతంత్రంగా ఒకహామీ యిచ్చారు. వేతనాలపెంపుదల, పునర్వ్యవస్థీకరణ వంటి సమస్యల పరిష్కారానికి, ఇతర వివాదాల సత్వర పరిష్కారానికి, లేబర్ కమిషన్ వంటి అత్యున్నత సంస్థ ఏర్పడుతుందని హామీ యిచ్చారు. కార్మికుల సమస్యల ఆందోళనలకు, పోరాటాలపై ఆంక్షలు విధించేందుకు లేబర్ కమిషన్ సాధనం కాబోదని ఆయన చెప్పారు.

కనీసవేతనం సమస్య పరిశీలనకు లేబర్ కమిషన్ నిష్పక్షిక అందేవరకు ఆగాలని దానన్ వాదిస్తున్నారు.

బ్యాంకింగ్ చట్టం సవరణ బిల్లులోని సెక్షన్ 38 ఎ, డి. క్లాజుల్వల్లా కార్మికులు తున్న ప్రదర్శనలనే హక్కులను హరించడమేనని ముందు ఈ హోంమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు జాతీయ లేబర్‌కమిషన్‌తో సంప్రదించకుండా నాకు తెలియకుండా అటువంటి పని హోంమంత్రి చేయలేడు. ఆర్థిక మంత్రి చేయలేడు. యథార్థానికి కార్మిక చట్టాలు, కార్మిక సంబంధాల తీరును పరిశీలించడం అన్నది జాతీయ లేబర్ కమిషన్ ప్రధానమైన పని.

జాతీయ లేబర్ కమిషన్ పేరు అడ్డుపెట్టుకొని ఉద్యోగుల వ్యతిరేకమైన కోర్కెలను తిరస్కరించడానికి వీలేదు. అలాగే దృష్ట్యా, లేబర్‌కమిషన్ పక్షమున ఈ పనికట్టు చేయటం ఉచితం కాదని అన్నారు."

అల్వారీస్ హెచ్చరిక

శాంతియుత నిరసన తదుపరి పగసాధింపుచర్యలు జరిగేపక్షంలో

సంయుక్త కార్యాచరణసమితి ప్రతిపాదిస్తుందని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితికార్యదర్శి శ్రీ పీటర్ అల్వారీస్ నేడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సెప్టెంబరు 19 దేశవ్యాపిత సమ్మె జరుగబోతున్న ప్రభుత్వోద్యోగులపై కేంద్రప్రభుత్వం చేయడం అనుచితం అని అల్వారీస్ కార్యాచరణ సమితి సమావేశం తదుపరి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొనారు.

ఆర్థిక వ్యవస్థకు ఏవిధమైన అవరోధం కలిగించకుండా జరుపదలచిన సహనశ్యాన్ని సడలించేందుకు కనీసంగా జరిగేది పరిమిత సమ్మె అని ఆయన చెప్పారు.

నిన్న చావన్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ తమ డిమాండ్‌లన్నింటి గురించి చర్చించేందుకు సంయుక్త కార్యాచరణ సమితి ఎల్లప్పుడూ ఇష్టపడుతూనే వుంటుందని అల్వారీస్ చెప్పారు.

వివిధ సాకులు చూపుతూ అసలు సమస్యలను నాన్చుతూనే వచ్చేందుకు, చర్చలకు సిద్ధంగా లేనిది చావన్, ఆయన ప్రభుత్వమే నని ఆయన స్పష్టీకరించారు.

చర్చలకు తాము సిద్ధమని చెబుతూనే అదే గొంతుతో జాతీయ లేబర్ కమిషన్ నిష్పక్షిక అందేవరకు కేంద్ర ప్రభుత్వోద్యోగుల కనీస వేతన సమస్య చర్చించబోమని చెబుతున్నది చావనేనని ఆయన అన్నారు.

కనీసవేతనం డిమాండ్ ఆమోదించటానికి చిక్కులున్నాయంటూ చావన్ చేసిన ప్రకటన అర్థరహితమైనదని అల్వారీస్ స్పష్టం చేశారు.

కార్మికులు న్యాయమైన వేతనాలు అడిగి సమ్మెదాకా ఆర్థిక పరిస్థితులు దాగుండలేవనటం మామూలు అయిందని విమర్శించారు.

జాతీయ లేబర్ కమిషన్, వేజ్ బోర్డు రాదని, కనీస వేతనం నిర్ణయ సమస్యతో కానికి ప్రమేయం లేదని చెప్పారు.

సమ్మె తత్వమని శ్రీ యస్. వి. గిరి

19 వ తేదీన దేశవ్యాపితంగా రైల్వే ఉద్యోగులసమ్మె తప్పదని అఖిలభారత రైల్వేమెన్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ యస్. వి. గిరి హైదరాబాద్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

మధ్యవర్తిత్వం విషయమై కేంద్ర టాలికి తోడ్పడిందని చెప్పారు.

ప్రభుత్వం అడిగిన మాటను తప్పిందని అన్నారు. ప్రభుత్వం అవలంబించిన మొండి వైఖరి, వివిధ రాజకీయ పార్టీలు కల్గిన కార్మిక సంఘాలు ఏకతాటిపైకి రావటానికి తోడ్పడిందని చెప్పారు.

భారత్ పై అయూబ్ ఆరోపణలు

పాక్ రక్షణ దినోత్సవం సందర్భంగా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ రక్షణ దినోత్సవం సందర్భంగా నేడు రేడియోలో ప్రసంగిస్తూ తమ ప్రజలు పడుతున్న కష్టాల విషయం భారతు చెయ్యకుండా భారతదేశ పాలకులు శక్తివంతమైన యుద్ధ యంత్రాంగ నిర్మాణంలో నిమగ్నులై యున్నారని ఆరోపించారు.

దేశభద్రతకు ఏ సూచనుండి ప్రమాదం వచ్చినా పాకిస్తాను సాయుధ సేనలు నేడు సర్వ సంసిద్ధంగా ఉన్నాయని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అన్నారు.

భారతదేశంలో తనమన్ని తగాలాన్నింటి శాంతియుతంగాను, గౌరవప్రదంగాను సంస్కరించుకోవాలని పాకిస్తాను సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నదనీ, అయితే యింతవరకు తమ ప్రయత్నాలకు భారతదేశం నుండి సముచిత సహకారమేమీ రాలేదనీ, పాకిస్తానుతో శాంతియుత సహజీవనం వలన తరిగేలాభాన్ని భారతదేశం గ్రహించగలిగే రోజు ఎప్పుడో ఒకప్పుడు వస్తుందని తాను భావిస్తున్నానని శ్రీ అయూబ్‌ఖాన్ తన ప్రసంగంలో చెప్పారు.

మూడేళ్ళనాడు జరిగిన పాక్ - భారత యు

విశాలాంధ్ర

1968, సెప్టెంబరు 7 శనివారం

సెప్టెంబరు 19

సెప్టెంబరు 19 సమీపిస్తున్నది 20 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు తమ కోర్కెలకై సమ్మె చేయనున్న రోజు అది. ఇందుకు దేశవ్యాపితంగా సన్నాహాలు పూర్తి అవుతున్నాయి.

ఇంతకాలం ఏమీ పట్టనట్లు ఊరుకున్న ప్రభుత్వం ఇప్పుడు మామూలు ప్రకారం, లాలన, బెదిరింపులు, విభేదాలు కల్పించటం మొదలైన ఎత్తుగడలను అవలంబిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రధాన కోర్కెలు నాలుగు.

అవసర ప్రాతిపదికపై కనీస వేతనాన్ని నిర్ణయించటం

కరువుభత్యాన్ని మూలవేతనంతో కలపటం

ధరల పెరుగుదలకు పూర్తి పరిహారం ఇచ్చే విధంగా కరువు భత్యాన్ని పెంచటం.

నిర్బంధ ఉద్యోగ విరమణ పథకాన్ని ఉపసంహరించుకోవటం.

ఇందులో మొదటి కోర్కెలకు ప్రభుత్వం సమేమీ ఒప్పుకోవటంలేదు. మిగతా అంశాలను సానుభూతితో పరిశీలిస్తానని, మధ్యవర్తి తీర్పుకు వాటిని నివేదించటానికి సైతం సిద్ధమేనని అంటున్నది.

కాని మొదటికోర్కె అసలు కీలక కోర్కె.

1957 లో అనాటి ధరలనుబట్టి కనీస వేతనం 125 రూపాయలు ఉండాలని అందనా వేశారు. ఆ ప్రాతిపదికపై ఈనాడు కనీస వేతనం 260 రూపాయలు ఉండాలి. కాని నేడు అమలులోవున్న కనీస వేతనం 180 రూపాయలు మాత్రమే

మౌలికమైన ఈ కోర్కెకు ప్రభుత్వం అంగీకరిస్తేనే ఉద్యోగుల పని పరిస్థితులు ఏమైనా మెరుగయ్యేది.

కనీసవేతనాన్ని సవరించటం ప్రారంభిస్తే కేంద్ర ఉద్యోగులకే అది పరిమితం కాదు. ఇతర రంగాలలోని వారందరూ ఆ కోరికను కోరతారు. ఇంత భారం ఎలా మోయటం అని చావన్ వాదన.

అవును కోరతారు. ధరలు విపరీతంగా పెరుగుతుండగా, వాటిని అదుపులో పెట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమౌతుండగా కనీస వేతనాన్ని అవసర ప్రాతిపదికపై పునర్నిర్ణయించవలసిందిగా కోరక, ఆందోళన చేయక, ఉద్యోగులు ప్రభుత్వ పరిశ్రమల కార్మికులు ఎలా ఊరుకుంటారు.

ఆ సాకుతో నేడు కేంద్ర ప్రభుత్వోద్యోగుల కనీస వేతనాన్ని పెంచటానికి నిరాకరించటం పూర్తిగా అన్యాయం.

ఈ కోర్కెలను అంగీకరిస్తే ప్రభుత్వానికి అదనంగా 200 కోట్ల ఖర్చయ్యేమాట నిజమే.

కాని ధనిక వర్గాల పన్నుల ఎగవేత, ప్రభుత్వవర్గాల దుబారా గుప్తధనం వలామణి, విదేశీ కంపెనీల లాభాల తరలింపు, స్వదేశీ సంస్థానాధీశుల ముడుపు చెల్లింపు మొదలైన వాటిని ప్రభుత్వం అపివేస్తే ఉద్యోగుల కోర్కెలను తీర్చటం అసాధ్యంకాదు.

దేశ ఆర్థిక జీవితాన్ని జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్న పెదుష్ట శక్తులను తాకటానికి సైతం నిరాకరిస్తూ, "డబ్బులేదు, డబ్బులేదు" అని ప్రతి దఫా, ఉద్యోగుల, కార్మికుల కోర్కెలను ప్రభుత్వం నిరాకరిస్తూ ఉంటే సహించే రోజులు అంతమయ్యాయి.

ప్రభుత్వం ఒకవైపున లాలన, బెదిరింపులు చేస్తూ మరొకవైపున తన జెబుసంస్థ ఐన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వారిచే ఉద్యోగులలో చీలికలు పెట్టేందుకు యత్నిస్తున్నది

జూలై 12 న జరిగిన సంయుక్త సంప్రతింపుల యంత్రాంగం సమావేశంలో సమ్మె నిర్ణయాన్ని బలపరచిన ఐ ఎన్. టి. యు. సి. ప్రతినిధి బీహారు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడూ ఐన కర్మ ఆ తర్వాత సమ్మెను వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేయసాగాడు. కార్మికుల కోర్కెలను పక్కదోవను పట్టించేందుకు మాదో పేకమిషన్ నియామకం అంటూ ఒక ప్రతిపాదన చేస్తున్నాడు.

ఈ సాకుతో మరికొన్ని సంవత్సరాలపాటు కనీసవేతన నిర్ణయాన్ని ప్రభుత్వం వాయిదా వేయవచ్చు. కనుకనే మూడో పేకమిషన్ ని నియమించాలన్న ఉద్యోగుల సంఘాలు నిరాకరిస్తున్నాయి

రెండో ప్రణాళిక ప్రారంభంలో, అనగా సుమారు 12 ఏండ్ల క్రితం ప్రభుత్వం అవసర ప్రాతిపదికపై కనీస వేతనం అనే సూత్రాన్ని ఆమోదించింది. అప్పటినుంచీ ధనాభావం పేరుతో వాయిదా వేస్తూనే ఉన్నది.

ఇలా సాగితే ఈ వాయిదాలకు అంతుండదు. కనుకనే ఆ సూత్రాన్ని ప్రభుత్వం అమలుజరపాలనీ, లేనిచో కనీసం నిర్బంధ మధ్యవర్తిత్వానికి ఆ అంశాన్ని సహితం నివేదించాలని ఉద్యోగుల సంఘాలు పట్టుపడుతున్నాయి.

ప్రభుత్వం అందుకు నిరాకరిస్తున్నది. సమ్మెచేస్తే అత్యవసర సరుకుల రవాణా దెబ్బతింటుందని, ప్రజా జీవితం స్తంభించిపోతుందని అంటూ. ఇతర ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు మధ్య విభేదాలు కల్పించాలని యత్నిస్తున్నది. సమ్మెచేస్తే ఎర్రడే పరిణామాలకు కార్మికులే బాధ్యులౌతారంటూ బెదిరింపులు చేస్తున్నది.

ఇలాంటి కుయుక్తుల ద్వారా ప్రభుత్వం ఉద్యోగులలో ఏర్పడిన తీవ్ర అసంతృప్తిని ప్రభుత్వం సరిక్కరించలేదు.

ప్రతిష్టకు, పట్టుదలకు పెనుగులాడక, అవసర ప్రాతిపదికపై కనీసవేతన నిర్ణయం అనే సూత్రాన్ని ఆమోదించటమో లేక ఆ అంశాన్ని నిర్బంధ మధ్యవర్తిత్వానికి పంపటమో ప్రభుత్వం చేయాలి. అంతకుమించి ఈ సమస్యకు మరో పరిష్కార మార్గంలేదు.

విద్యుత్ బోర్డు రెవిన్యూ విభాగం వారి "నిబంధనల మేరకు పని"

పనిభారం తగ్గించుకోటానికి జరిపే పోరాటంలో ప్రథమ ఘట్టం ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క నెలసరి ఆదాయం దాదాపు రు 2.6 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ మొత్తం ఆదాయంలో ఒక్కొక్క ఆపరేషన్ సర్కిల్ గల రెవిన్యూ శాఖ సిబ్బంది క్రింద భద్రపెట్టబడుతున్నది 3.5 శాతం మాత్రమేనని అందాన్లో తెలుస్తున్న విషయం.

ఇటీవల విద్యుత్ సంస్థ అధ్యక్షులు చేసిన పత్రికా ప్రకటనలో రెవిన్యూ శాఖలోని ఉద్యోగుల పర్యవేక్షణలోని లోపాల వలన సంస్థ యొక్క ఆదాయం వసూలులో వ్యత్యాసంగా లెక్కలు రాసటంగా తెలియజేయడం జరిగింది. బోర్డు అధ్యక్షులు జేసిన ప్రకటన కేవలం సామాన్య ప్రజానీకాన్ని యదార్థ విషయాల నుండి మళ్ళించడం మినహా మరేమీగాదు.

విద్యుత్‌సంస్థలోని ముఖ్యంగా రెవిన్యూ విభాగానికి చెందిన ఉద్యోగుల పనిభారం, దుస్థితి పట్ల సంస్థ అధ్యక్షుల దృష్టిని తీసుకొని వెళ్ళి వాటి పరిష్కారానికి పూనుకోక పోవడం జరుగుతుండగా, కేవలం సరైన సూపర్‌విజన్ లేకపోవడం వల్లనే సంస్థకు సరైన ఆదాయం లభించడంలేదని నాదించడం బూటకంతప్ప మరేమీగాదు.

శ్రీ
కె. ఆర్. కృష్ణ
[విశాలాంధ్ర విలేకరి]
ఏలూరు

ఎలక్ట్రిసిటీ బోర్డు అమలులో కిరాక పూర్వం (1959 నం॥ ఎస్పియల్‌కు ముందు) రెవిన్యూ విభాగంలో పనిచేసుకూ సాగుతుండేది. ఇందుకు కారణం ఎల్ట్రిసిటీ మాన్యుయల్‌లో నిర్దేశించిన నిబంధనల మేరకు గుమాస్తాలు, సూపర్‌వైజింగ్ స్టాఫ్ విభాగానికి వారియొక్క విధులను నిర్వహించడం జరుగుతుండేది.

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు మాన్యుయల్ ప్రకారం రెవిన్యూశాఖలోని సిబ్బంది చేసుకలిసిన సర్వీసులు, సిబ్బంది, ప్రస్తుతం చేస్తున్న సర్వీసులు సిబ్బంది వివరాలు ఈ క్రింది ఎట్టిలో పొందుపరచబడినవి.

ఉద్యోగిహోదా	మాన్యుయల్ ప్రకారం చేయవలసిన సర్వీసులు	ప్రస్తుతం చేస్తున్న సర్వీసులు
బిల్‌కలెక్టర్	800 అర్బన్ లేక 500 రూరల్	900 అర్బన్ లేక 800 రూరల్
సబ్‌ఇన్స్పెక్టరు ఆఫ్ బిల్ కలెక్టర్సు	10 మంది బిల్‌కలెక్టర్సు పని చూచుట	15 నుండి 20 మంది బిల్‌కలెక్టర్స్ పని చూచుట
బిల్స్ గుమస్తా	400 పవర్ సర్వీసులు లేక 500 సాదా సర్వీసులు	అన్నిరకాల సర్వీసులు 700 నుండి 1100 వరకు
బిల్స్ సూపరింటెంటు	2500 సర్వీసులు సూపర్ విజన్	4000 నుండి 7000 వరకు సూపర్ విజన్
ఎకౌంటెంట్	7500 సర్వీసులు సూపర్ విజన్	8000 నుండి 12,000 వరకు సూపర్ విజన్

మాన్యుయల్‌లో నిర్దేశించిన నిబంధనల వాస్తవానికి అర్థం ఎన్నోతరం కన్పించకపోవడం వలన సర్వ ప్రణాళికల అమలుజరుపుటలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీబోర్డు రెవిన్యూ విభాగానికి చెందిన ఉద్యోగులు తమపై మోపబడిన పనిభారంతో విసిగి వేసారి, తుదకు ఈనెల 2 వ తేదీనుండి 'నిబంధనలమేరకు పని' ఉద్యమం ప్రారంభించడం జరిగింది. విద్యుత్ సంస్థ ఉద్యోగులు సాగించుతున్న ఈ ఉద్యమానికి మూల కారణాలను ఈ వ్యాసంలో తెలియజేస్తున్నాము —సం॥

ప్రతి రాష్ట్రంలోనూ విద్యుచ్ఛక్తి పంపిణీ ప్రముఖ స్థానమూ క్రమించు తున్నది. వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి వినియోగం, మారుమూలపల్లె గ్రామాలకు సరఫరా జరిగేటట్లు పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్నది. విద్యుచ్ఛక్తి పంపిణీ కార్యక్రమాలు చేపట్టిన బోర్డు అందుకు తగిన దామాషాలో సిబ్బంది పెంచుటలో మాత్రం శ్రద్ధ వహించుట లేదు. ప్రతినెలా పెరుగుతున్న కొత్త కనెక్షన్స్ దృష్ట్యా వెకన్, నన్‌డివిజన్, డివిజన్ కార్యాలయాలలో పనిభారం అధికం అవుతున్నది. వెకన్ ఆఫీసులో కనీసం ఒక్క గుమాస్తానైనా నియమించడం జరగడంలేదు.

విద్యుత్‌సంస్థల ఆదాయంలోకి రెవిన్యూ ఆఫీసులు ఎంత ముఖ్యమో, వ్యయంలోకి వెకన్ ఆఫీసులు అంత ముఖ్యము, అయితే పట్టు లాంటి వెకన్ ఆఫీసు విషయంలో ఉదాసీన వైఖరి అవలంబించడం వలనైతే అధికారులను ఏ సమాధానం కాన్పిస్తున్నా వెకన్, ఆఫీసుల నుండి అధిక ఆదాయాలు లేకుండాపోయి, ఎస్టిమేట్లు మంజూరు, వర్క్‌ఆర్డర్సు ఇచ్చుట మొదలైన పనులలో అవినాభావ్యమైన జాప్యం జరుగుతున్నది. తత్ఫలితా విద్యుచ్ఛక్తి వినియోగదార్లు యిబ్బందులకు గురికావాల్సి వస్తున్నది.

ఇక రెవిన్యూ విభాగంలోని ఉద్యోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న కొత్త సర్వీస్ కనెక్షన్‌తోనూ పెంచకపోవడంతో పని భారం విపరీతంగా పెరిగిపోయింది. ఉద్యోగ్యగుమస్తా 450 లేక 500 సర్వీసులు లెక్కచూడవలసినదిపోయి ప్రస్తుతం 1000 లేక 1100 సర్వీసులకు లెక్కలు కట్టవలసి వచ్చింది. అంతేగాకుండా బోర్డు స్థాపించక పూర్వము నెలసరి పారితోషికం బాలాస్వీకరించిన పుండేవి. ప్రస్తుతం ఈ నెలసరి పారితోషికం విపరీతంగా పెరిగినాయి. అందుకు తోడు అంతర్యంగా వినియోగ దారులు చెల్లించే బిల్లుల తాలూకు రోమ్మ మణి మార్జిన్ల సంఖ్యకూడా పెరిగింది. ఈపని చూచుటకు ప్రత్యేక సిబ్బందే లేదు. బిల్లులు చూచే సిబ్బందే ఈ పని కూడా చూడాల్సి వస్తుంది. శక్తికి మించిన పనిని ఉద్యోగుల నెత్తిపై వుంచి సమర్థత లోపించిందని అనడం యథార్థమని ఎంచలేము. ఇందుకు ఉద్యోగుల బాధ్యత కాదు. మాన్యుయల్‌లో నిర్దేశించిన ప్రకారం పనికి తగినట్లుగా సిబ్బందిని నియమించడం, ఉన్న స్వల్ప సిబ్బంది చేతికి దివదిరుకు పెరుగుతున్న పనిని అప్పచెప్పడం ప్రయత్నించడం అధికారుల బర్లంక్ష్యవైఖరే ప్రస్తుత అస్తవ్యస్తానికి ప్రధాన హేతువు.

హెచ్చు పన్నీసులు ఇచ్చుటకుగాను, వ్యయాలాభాలో కొత్త దినిలను, సబ్ దివిజన్లు పెక్షన్లు సృష్టించి, ఆఫీసర్ల సంఖ్యామాత్రం పెంచడం జరిగింపాని, అందుకుతగినట్లుగా రెవిన్యూ శాఖలో సిబ్బంది పెంచడం జరగలేదు. ఇది నేల విడిచి సాము చేయడం లాంటిది.

అంతేగాకుండా రాష్ట్రంలోని ఎక్కువ రెవిన్యూ ఆఫీసులకు ఉద్యోగులు కూర్చుని పని జేయుటకిగాను స్థలికలేదు. కనీస సౌకర్యాలు లేకుండా వున్నవి. కొన్నిచోట్ల వర్షము వస్తే రికార్డులు, సిబ్బందికూడా తడిసిపోయే స్థితి. అద్దె ఇండ్లలో కార్యాలయాలు నడపవలసి రావడంతో నడపలేకుండానే వున్నాయి దీనికి కారణం పెద్ద అధికారుల ప్రాపకం సంపాదించిన అద్దెకిచ్చిన యజమానులు కొంత మంది పుడుతుమని తెలిసిందనుకున్నది.

సిబ్బందిపై మోపబడిన అదనపు పనిభారం, సిబ్బంది స్థితిని తెలియపరచకూడదని సాక్షి రాష్ట్ర ఎస్. జి. ఓ. సంఘం అధ్యక్షుడు అధికార్ల పద్ధతి రాయరాయనాయుడు జనవి. విజ్ఞప్తి పత్రాలను అందజేయడం జరిగింది. సంఘ నాయకులతో సంప్రదించడం దానే. ఒక్కొక్క గుమస్తా 700 సర్వీసులు చేయవలసిన విద్యుత్ సంస్థ వారు ఏకపక్ష నిర్ణయాన్ని జారీ చేశారు. 1963 సంవత్సరం జనవరి నెల నుండి అధికారులకు అనేక సార్లు గా అందజేసిన విజ్ఞప్తులను పాటించ చేయక పోవడం ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి చెలరేగింది.

ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధనకై ఈ నెల 2 తేదీ నుండి తమ పోరాటంలో ప్రథమ ఘట్టంగా 'నిబంధనల మేరకు పని' ఉద్యమాన్ని ప్రారంభించి సాగించుతున్నారు.

బిల్‌కలెక్టర్	500 రూరల్	800 రూరల్
సబ్‌ఇన్స్పెక్టరు ఆఫ్ బిల్ కలెక్టర్సు	10 మంది బిల్‌కలెక్టర్సు పని చూచుట	15 నుండి 20 మంది బిల్‌కలెక్టర్స్ పని చూచుట
బిల్స్ గుమస్తా	400 పవర్ సర్వీసులు లేక 500 సాదా సర్వీసులు	అన్నిరకాల సర్వీసులు 700 నుండి 1100 వరకు
బిల్స్ సూపరింటెంటు	2500 సర్వీసులు సూపర్ విజన్	4000 నుండి 7000 వరకు సూపర్ విజన్
ఎకౌంటెంట్	7500 సర్వీసులు సూపర్ విజన్	8000 నుండి 12,000 వరకు సూపర్ విజన్

గవర్నరు పర్యటన పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

దేవరకొండ, సెప్టెంబరు 6

నల్లగొండజిల్లా, దేవరకొండ తాలూకా, చింతపల్లి పంచాయితీసమితి కేంద్రానికి గవర్నర్ రాక సందర్భంలో వారికి స్వాగత సన్నాహాలను, లంచ్ ఏర్పాట్లకుగాను, పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ మల్లారెడ్డి వారి ఆదేశాలమేరకు కలిసి ప్రతి గ్రామ పంచాయితీ నిధినుండి 100 రూపాయల చొప్పున ఇవ్వాలని, అట్టి ఖర్చు ఏదో ఒక ఖర్చు కింద రికార్డు సరిచేసుకోవాలని విన్నవించి, పంచాయితీ అధ్యక్షులనుండి డబ్బు వసూలు చేశారు. ఈసమితిలో 43 పంచాయితీలు ఉన్నాయి. ఒకటి రెండు పంచాయితీలు మినహా మిగతా అన్ని పంచాయితీల నుండి డబ్బు తీసుకున్నారు. గవర్నర్ ఖర్చుపేరుతో పంచాయితీ డబ్బును ఖర్చుపెట్టే అధికారం వీరికి ఎవరిచ్చారు.

ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి దోషులైన వారిపై దృష్టి తీసుకుని పంచాయితీ నిధికి తిరిగి 100 రూపాయలు జమ కట్టించవలసిన అవసరముంది.

కరువుతో ప్రజానీకం బాధపడుతూంటే గవర్నర్ పర్యటన సందర్భంలో వేలు, లక్షలు రూపాయలు అనవసర ఖర్చులు పెట్టటం సహించరాని విషయం,

పోలెపల్లిభూస్వామి శంకరయ్యారెడ్డి గవర్నరుకు విందు ఏర్పాటు చేసి, తన హుందాతనం పెంచుకొనుటకు వెంకటేశ్వరనగర్ వ్యాపారస్తులవద్ద చందాలు వసూలుచేసి గేటు నిర్మించి గవర్నర్‌కు అపి పూలదండ వేశారు. ప్రభుత్వం యికముందు ఈలాంటి దర్పాలు జరగకుండా అరికట్టవలసి వుంది.

విజయరామరాజు ప్రభృతులపై చర్యలు

ఉపసంహరణకై డిమాండ్

ప్రొద్దుటూరు సెప్టెంబరు 6

ఉపాధ్యాయ నాయకులు శ్రీ విజయరామరాజు, శ్రీ చిక్కం నాగేశ్వరరావుగార్లపై తీసుకున్న చర్యలను గట్టిగా వారిపై తీసుకున్న చర్యలను ఉపసంహరించుకొని ఉపాధ్యాయ ఉద్యమ నాయకులకు కాపాడవలసిందిగా ప్రొద్దుటూరు మునిసిపాలిటీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది.

పై సమావేశం శ్రీ యస్. మహబూబ్ అధ్యక్షతన ఆగస్టు 30 న జరిగింది. సంఘ కార్యదర్శి శ్రీ కె. పి. రూబెన్ వివేదిక ప్రవేశపెట్టారు. సమావేశానికి పలువురు ఉపాధ్యాయ నాయకులు హాజరయారు. విద్య ఉపాధ్యాయ సమస్యలపై తీర్మానాలు ఆమోదించారు.

సోదరజిల్లా ప్రజలమధ్య ద్వేషం పెంచే భూస్వాములు

మైలవరం వాయిదా వేసి సోమశిల ప్రాజెక్టు చేపట్టాలనే వింతకోర్కెపై కడప జిల్లా రైతుసంఘ అధ్యక్ష కార్యదర్శుల విమర్శ

కడప, సెప్టెంబరు 6

"కడప జిల్లా ప్రజలను శాశ్వతంగా కరువు బారినుండి తప్పించే మైలవరం ప్రాజెక్టు ఆపివేసి, సోమశిల ప్రాజెక్టు ప్రారంభించాలని నెల్లూరు జిల్లాలోని కొందరు భూస్వాములు కోరడం సముచితంకాదు - మైలవరం ప్రాజెక్టు కేవలం పెన్న నీటిపైననే ఆధారపడదు. తుంగభద్ర ఎగువ కాల్వలో ఒక భాగంగా పిలవబడుతూవుందని-నెల్లూరు జిల్లాలోని మెట్టు తాలూకాలకు సాగర్ రెండవదశ పూర్తి అయిన తర్వాతకూడా నీరు కావాల్సివస్తే, శ్రీశైలం నీటిని కుందునదికి మళ్ళించటంద్వారా సోమశిల ప్రాజెక్టు నిర్మించవచ్చని, న్యాయమైన ఈ కోర్కెలు నెల్లూరు సోదరులు కోరితే కడప జిల్లా ప్రజలు బలపర్చుతారని కడప జిల్లా రైతుసంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు జె వెంకట్రామరెడ్డి, ఐ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

నీరందించే మైలవరం ప్రాజెక్టును మానిత్తిపై నుద్దేశిస్తే, ఈ మధ్యకరం ప్రాజెక్టును నవవర్ష ప్రణాళికలో చేర్చుచుటకు చేర్చుటకు తర్వాత నని ప్రారంభించుటకు మా జిల్లా రైతాంగం ప్రభుత్వంపై యెంతో నమ్మకం పెట్టి వేయవలసి వచ్చినది. ఈ సందర్భంలో మా జిల్లా పార్లమెంటు సభ్యులు శ్రీ పి తిమ్మారెడ్డి అనుగమనంగా ప్రభుత్వంయొక్క పూనికతో వైఖరిని, పాలిటిక్ నిధానాన్ని యెరుగొనడంలో చేసిన కృషి మేము ప్రశంసించుచుండా వుండలేము. ఇంత జరిగిన తర్వాత కూడ మాకర్నూలు తుడిచేయడం ప్రభుత్వం కేవలం ప్రాజెక్టు పోస్టుగుడ్డ నిర్మాణ గృహం నిర్మాణం పూర్తి చేసినది. అంతకంటే ఒక్క అడుగు కూడ ముందుకు పోలేదు. యింతలో నెల్లూరుజిల్లా భూస్వాములు యీ ప్రాజెక్టును స్వస్తి చెప్పాలని ఆందోళన ప్రారంభించడం వింతగా వున్నది.

మైలవరం ప్రాజెక్టు కేవలం పెన్న నీటి పైననే ఆధారపడి నిర్మించబడకపోయినా లేదు. తుంగభద్ర ఎగువకాలువ వద్దకంటే మైలవరం ఒక భాగం. తుంగభద్ర రిజర్వాయర్ నుండి మైలవరానికి నీరందించడానికే ప్రధానంగా యింతకాలం దీని నిర్మాణం అని కోరుకుంటున్నాము.

ఆగిపోయినది. ఎగువ కాలువ రెండవ దశ నిర్మాణం ప్రారంభమైనందున ప్రభుత్వం మైలవరాన్ని చేపట్టింది. తుంగభద్ర నదీ జలాలను కూడ మా జిల్లాకు దక్కకుండా తమ జిల్లాకు తరలించుకొని పోవాలనే నెల్లూరుసోదరుల అభిప్రాయం. సాగర్ రెండవ దశలో నెల్లూరుజిల్లాలో కొన్ని మెట్ట తాలూకాలకు నీరందుతుంది. ఇంకా నీరు కావలసి వస్తే శ్రీశైలంనీటిని మళ్ళించడానికి మళ్ళించడం ద్వారానూ కోరుతున్న సోమశిల ప్రాజెక్టును నిర్మించవచ్చు. ఇటువంటి న్యాయమైన కోర్కెను నెల్లూరు సోదరులు కోరితే మా జిల్లా ప్రజలుకూడ తప్పక బలపరుస్తారు.

అందరికీ ఆమోదయోగ్యమైన ఇటువంటి మార్గాన్ని వదలి నరవన వుంటున్న ఇరు జిల్లాలరైతులమధ్య అనారోగ్యకరమైన, ద్వేషపూరితమైన వాతావరణాన్ని సృష్టించడానికూడ నెల్లూరుజిల్లా రైతు నాయకులు తగని పని. ఇప్పటికే పొరుగు కడుపురిస్థితుల నెదుర్కొంటూ వనగుండం నూరేళ్ళాయువుగా బ్రతుకుతున్న కడపజిల్లా మెట్టప్రాంతపు రైతులు నోళ్ళు కోట్టేటట్లుగా ప్రవర్తించి నెల్లూరు పడుకుపడిన అసత్యపు పద్ధతిలో వినియోగించిన ప్రయత్నించడం మంచి పని కాదు మనవి చేస్తున్నాము. సమస్యలున్న నెల్లూరుజిల్లా సాధారణ రైతాంగం, వారి ప్రతినిధులు బేనాడ రామచంద్రారెడ్డి వంటి భూస్వాములు అసాధారణ కోర్కె వెనుక దాగివుంటున్న అక్రమాన్ని అర్థం చేసుకుంటారనే నమ్మకం కలదు.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మైలవరాన్ని వ్యతిరేకిస్తూ నెల్లూరు సమావేశం చేసి తీర్మానానికి ఎట్టి విలువ యివ్వక మెలకే అదనపు నిధులను కేటాయించి ప్రాజెక్టుని త్వరగా కాలంలోగానే మైలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరుకున్నాము.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ నేడు డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు శుభాంతరాలను తెలిపారు.

రాష్ట్రపతి సందేశంలో యిలా వున్నది,

దేశానికి మరింత సేవ చేసేందుకు, మీరు అమూల్యోన్నతంగా దీర్ఘకాలం జీవించాలని కోరుకుంటున్నాను.

కె. జి. సర్వతి సూపరింటెండెంటు అక్రమ చర్యలు

విశాఖపట్నం, సెప్టెంబరు 6

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కె. జి. హెచ్. శాఖ సర్వసభ్య సమావేశం ఆగస్టు 30 వ తేదీన యిక్కడ జరిగింది.

సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

రాష్ట్రవ్యాపితంగా మెడికల్ ఉద్యోగులు తలపెట్టిన సమ్మెగురించి, తదనంతరం జరిగిన పరిణామాలను గురించి శ్రీ గురుమూర్తి సభకు వివరించారు.

సెప్టెంబరు 11 తేదీన దేశ వ్యాపితంగా జరగనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సరసన సమ్మెలో వైద్యారోగ్యశాఖలోని వైద్య ఉద్యోగులకు శ్రీ గురుమూర్తి పిలుపునిచ్చారు.

వైద్య ఉద్యోగుల వినూత్నరంగంలో కె. జి. హెచ్. సూపరింటెండెంటు అక్రమంగా వ్యవహరిస్తున్నారని ఇందుకు ఎంప్లాయీస్ మెంటు బ్యాంకు కార్యాలయంవారు కూడా తోడ్పడుతున్నారని సభకు పెక్కురు సంధి పరిచారు.

మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపు యూనియన్ అయినప్పటికీ, గుర్తింపు యూనియన్ విషయంలో నెరవేర్చవలసివున్న పరతులను, డి. ఎం. ఎస్. ఆదేశానుసారం వలసినంగా అదేశించినప్పటికీ, కె. జి. హెచ్. సూపరింటెండెంట్ అమలు పర్చటంలేదని సభ అభిప్రాయపడింది. ముఖ్యంగా అస్పత్రి ఆవరణలో సమావేశములు కేటాయించే విషయం, నోటీసుబోర్డు ఏర్పాటు తదితర విషయాల్లో ఉల్లంఘన జరుగుతున్నట్లు పేర్కొనబడింది.

గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు విషయంలో కూడా సూపరింటెండెంట్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని సభకు పేర్కొన్నారు.

ఉద్యోగులకు క్వార్టర్సు కేటాయించే విషయంలో తన అనుచరులను, యూనియన్ వ్యతిరేకులను ప్రాధాన్యత ఇస్తున్నారని సభకు ఎరుపుకు తెలియజేశారు.

వారాంతపు సెలవును మంజూరు చేయకుండా సూపరింటెండెంట్ వైద్య ఉద్యోగులపై పనిభారాన్ని పెంచుతున్నందుకు సభ అసంతృప్తి తెలియ జేసింది.

రోడ్ అండ్ బిల్డింగ్ పనివారలపై యజమానుల దాడి

విశాఖపట్నంలో

విశాఖపట్నం, సెప్టెంబరు 6

గత మాసం 24 వ తేదీన విశాఖపట్నంలో రోడ్ అండ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్సు యూనియన్ స్థానిక కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షతనసేర్పడింది. యూనియన్‌కు శ్రీ ఆర్. మజందార్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. యూనియన్‌లో వివిధ తరగతులకు చెందిన 450 మంది సభ్యులుగా చేరారు.

కార్మికుల యూనియన్ పెట్టుకోవటాన్ని సహించలేని కంట్రాక్టర్లు పెద్ద ఎత్తున యూనియన్ కార్యకర్తలపై దాడి ప్రారంభించారు. యూనియన్‌ను ఏర్పాటుచేసిన మూడు రోజులకే 12 మంది కార్మికులను కంట్రాక్టర్ రామదాస్ పని నుండి తొలగించారు. ఆ మరుసటి రోజు సంప్రదింపుల సందర్భంగా తొలగించిన కార్మికులను తిరిగి పనిలో పెట్టుకునేందుకు కంట్రాక్టర్ అంగీకరించారు. కాని మరుసటి రోజే యూనియన్ కార్యవర్గంలోని వారిని, ముఖ్య యూనియన్ కార్యకర్తలను మొత్తం 9 మందిని కంట్రాక్టర్ తిరిగి పని నుండి తొలగించారు. ఈ అన్యాయాన్ని గురించి లేబర్ ఆఫీసరుకు తెలియజేసినప్పటికీ కార్మికులకు ఎట్టి న్యాయం చేకూరలేదు.

దగ్గరలో వున్న నావల్ మిలిటరీ సిబ్బంది కూలీల అక్కడి అరాచకాలతో విసుగెత్తి వచ్చి కంట్రాక్టర్లు తిరిగి పనిలోకి తీసుకోవాలని యూనియన్‌ను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. (సం. వి.)

జాన్ అహమ్మద్ మృతి

బందరు పట్టణ కమ్యూనిస్టు సమితి సంతాప ప్రకటన

బందరు, సెప్టెంబరు 6

బందరు పట్టణ కమ్యూనిస్టు కార్యకర్త జాన్ అహమ్మద్ ఆగస్టు 30 వ తేదీ అకాల మరణానికి గురి అయినారు. వీరు పంట్లు తోను పుల్లలు అమ్ముకొని జీవించే వారు పుల్లలను గూడూరు సమీప ప్రాంతాలకు వెళ్ళి పుల్లలు కొడుతూ పెట్టె పైనుండి పడి తర్వాత గవర్నమెంటు ఆసుపత్రిలో మరణించారు. వీరికి యిద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కల్గి వున్నారు.

జాన్ అహ్మద్ 20 సంవత్సరాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడు. వీరు బందరు పట్టణంలో జరిగిన అన్ని ప్రజా వుద్యమాలలో పాల్గొన్నారు. ప్రతిక్రియాత్మక పన్నులకు వ్యతిరేకంగా పోరాటంలోను వీరు ముందుండి అనేక సందర్భాలలో పై అధికారులతో వీరు మిలు పర్కుడుగా పనిచేస్తూ మిల్లుపర్కర్సు యూనియన్ స్థానికంగా ముఖ్యపాత్ర వహించి కార్మికుల సమస్యల్లో పనిచేస్తూ కార్మికుల సమస్యలపై పోరాటం నడిపించడంలో పనిచేసింది తీసుకొన్నారు. అప్పటినుండి పుల్లలు అమ్ముకొని జీవనం గడుపుకున్నారు.

బందరు పట్టణ సమితి సమావేశమై వారి అకాల మరణానికి చింతిస్తూనూ వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ తీర్మానించింది.

కమ్యూనిస్టుపార్టీకి విరాళాలు

కావలి, సెప్టెంబరు 6

నెల్లూరుజిల్లా కావలి తాలూకా చింతలంగిరి వారి ఇండికలో తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యురాలు శ్రీమతి మునగాల వెంకటమ్మ. గ్రామ శాఖ కార్యదర్శి శ్రీ చేరెడ్డి మునలారెడ్డి, తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ షేక్ ఖాసిం గ్రామంలో యింటింటికి

రేడియో

ఆదివారం సెప్టెంబరు 8
శక 1890 భాద్రపద 17

విజయవాడ

357.1 మీ. 840 కిలోసై.

ఉదయం 6.00 వందేమాతరం. భక్తి రంజని - అన్నమాచార్య కీర్తనలు: 6.40 అం.వా: 6.45 యోగముక్తావళి 6.50 పొరలంపనులు: 7.00 తె. వా: 7.15 సంగీత కథన - నీవి సురభు: 7.30 హి. రిలే: 7.45 హిందీ పాటలు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 బొమ్మరిల్లు: 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన చిత్రసీమ: 2.30 వాద వినోదం: 3.00 డెక్ ఆఫ్ ఎ సేల్స్‌మాన్. నాటిక: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 సాం. వా: 6.10 రాష్ట్రత్వము - కథాకాలక్షేపం: 6.40 వెలుగుబాట: 7.00 అం. వా: 7.15 పంట సీమలు 7.45 పరవళ్ళు: 8.00 చిత్రతరంగిణి. 8.15 ప్రవంగం: 8.30 జానపద్‌గిన్స్: 9.00 అం.వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లము: 9.45 ఎస్. ఎల్. ఎస్. శ్రీ - వయోలిన్: 10.30 అం. వా: 10.35 సాం. వా: 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30వందేమాతరం-మంగళ ధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా 6.45 భక్తిరంజని. అన్నమాచార్య కీర్తనలు: 7.00 తె. వా: 7.15 సంగీత కథనం: 7.30 అమరవాణి సంస్కృత కార్యక్రమం: 7.45 ప్రతిమాల: 7.50 యోగముక్తావళి. 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వోటిలో వేంకటేశ్వర్లు - గ్రంథం: 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి. 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన చిత్రసీమ: 2.30 వాద వినోదం: 3.00 డెక్ ఆఫ్ ఎ సేల్స్‌మాన్. నాటిక: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 సాం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్-కడపల మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట 7.45 పల్లా కాష్ట ఎరి కోధన ఎమీక్ష: 8.00 ఆంగ్లము: 8.15 ఈ మానవు పాట: 8.20 నగరవాణి: 8.30 మీరు కోరిన పాటలు: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లము: 9.45 ఎస్. ఎల్. ఎస్. శ్రీ - వయోలిన్: 10.30 అం. వా: 10.35 సాం. వా: 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)
సాం 5.55 నుండి రాత్రి 10.40 వరకు
కదివారములు మాత్రము
సాం 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై)
సాం 5.55 నుండి రా 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 1060 కిలో సై.

మధ్యాహ్నం: 2.00 చిత్రగీతి: 2.10 ఉ. వా: 2.20 సుగంధగీతి: 2.30 బచ్చో కెలియే: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి. 7.30 వర్గం: 8.00 పాశ్చాత్య సంగీతం: 8.30 వహాది పుస్పేన్‌ఖాన - ఆయోల్: 9.00 చిత్రంపటి సే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం. మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 అంజలి గీతం: 7.30 చిత్రగానం: 8.00 అం. వా: 8.15 వి. రామచంద్రన్: 8.45 అబ్బాయిపు - పిల్లల కార్యక్రమం: 9.30 కథాసంగం - కదంబ కార్యక్రమము (ఎయోళ్ళు): 10.00 హార్మోనిక - కదంబ కార్యక్రమం (తన్ని మిమ్ము): 10.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.31 అం. వా: 1.40 హిం. వా 1.50 తె. వా: 2.00 "వాసకోసం" సంక్షిప్త శబ్దచిత్రం 3.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
సాం 5.30 నుండి 6.05 వరకు
60.96 మీటర్లపై గూడా

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ కెయిదిగిక. 7.00 తె. వా: 7.15 మరి కొంత అరి. బాల సరస్వతి వీణ. జి. ఎల్. ఎస్. మ్యూజిక్: 7.30 గిరిమాలిక 8.00 తత్త్వజ్ఞ వదం: 8.30 ఆంగ్ల సంగీతం: 8.45 ఇంటి ప్రాంత సంగీతం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లము: 10.00 పాశ్చాత్య సంగీతం: 10.30 అం. వా: 10.35 సాం. వా: 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

చంద్రగిరి సమితి ఏరియాలో మునుపెన్నడూ లేని కాటకం

చంద్రగిరి సమితి అధ్యక్షులు శ్రీ పట్టాభిరామిరెడ్డి వివరణ

చంద్రగిరి సెప్టెంబరు 6

చిత్తూరుజిల్లా చంద్రగిరి పంచాయితీ సమితి ఏరియాలో దుర్భరమైన క్షామం ప్రబలిందని సమితి అధ్యక్షులు శ్రీ యం పట్టాభిరామరెడ్డి ఒక ప్రకటనలో వివరించారు

రాయలసీమలో ఆకలిచావులు సంభవించిన వెనుకటి కరువు రోజుల్లో కూడా చంద్రగిరి తాలూకాలో సామాన్య జనం కలో గంజో తాగి జీవించేవారు.

కానీ నేడు ఆ పరిస్థితులు కూడాలేవు

కొన్ని గ్రామాలలో బావులు కింద, పూడికాల్వలు కింద పైర్లు పెట్టారు. నేడు అవి కాస్తా వట్టిపోవడంతో ఆకలి అనుకుంటుందని ఆశించిన పంటలన్నీ పైరు మలమల మాడిపోతుంటే రైతాంగం విలాపాలతో సమితి కోరుతున్నారు.

తాలూకాలోని పెద్ద చెరువులన్నీ ఎండిపోయినవి. ఎగా హుణ్ణాలలో అడుగుగా వుండే బావులు ఎండిపోవడంతో పశువులకు నీటిసమస్య ఏర్పడింది చిందేనీరు తెచ్చుకోవాలంటే గంటలతరబడి ఎదురుచూడాల్సి వస్తోంది.

ఈ తాలూకాలో శ్రేష్ఠ దేవస్థానం కాలంనుండి వారుతుండే పూడికాల్వలు కళకళలు ఎండిపోయినవి వృద్ధులైన పెద్ద రైతులు ఇంత తీవ్రమైన కాటకం ఎన్నడూ సంభవించలేదంటున్నారు.

జూలై నెలలో 85 పైసలు అమ్ముతుండిన బియ్యం కేజీ రాగులు ప్రస్తుతం 1.40 పైసలు, శేరు పుప్పుమిద్దు 1.25 పైసల నుండి 1.75 పైసలకు పెరిగినవి.

ఏ చెట్టుకింద చూచిన విషాదమే. వరలు పోతున్న జనం బహిరంగా కన్నీళ్లు కార్చుతున్నారు.

భయంకరమైన యీ కరువు నుండి తాలూకాలోని ప్రజలను రక్షించాలంటే ప్రభుత్వం తక్షణం వహోయ కార్యక్రమాలు ప్రారంభించాలని సమితి అధ్యక్షులు శ్రీ పట్టాభి రామరెడ్డి తన ప్రకటనలో కోరినారు.

బావులను లోతు కిలుంచే కమతాలు పైన రిగ్గు యంత్రం దండగిరి సమితికి ఒకటైనా కేటాయించాలని అయన తన ప్రకటనలో కోరినారు.

చంద్రగిరిలో ఆకలి యాత్ర

సెప్టెంబరు 11 న

చిత్తూరుజిల్లా చంద్రగిరి తాలూకాలో కరువు తీవ్రతను పరిష్కరించుటకు చంద్రగిరి సబ్‌కలెక్టరు వద్దకు సెప్టెంబరు 11 న ఆకలియాత్రను నిర్వహించాలని తాలూకా సమితి సమావేశంలో నిర్ణయించారు.

పైన సూచించిన ఆగస్టు 31 న శ్రీ పి. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన చంద్రగిరి తాలూకాలో కరువు పరిస్థితి సంతరించి, కరువు నివారణ చర్యలు చేపట్టాలనీ, దాని అమలు నిమిత్తం ఎన్నికైన అధ్యక్షులు డాక్టర్ వెంకటరావు ఉపాధ్యక్షులు డాక్టర్ నరసింహయ్య, సంగీతం డాక్టర్ జి. కె. రాజు విచ్ఛిన్న దర్యాప్తు జరిపినారు. 1958.81 సంవత్సరానికి అధ్యక్షులు డాక్టర్ డా. వెంకటరావు ఉపాధ్యక్షులు డా. కె. నాగరాజు కార్యదర్శిగా పెనుమాళ్ళు ఆంజనేయులు సంయుక్త కార్యదర్శిగా యం. భూషణం కార్యవర్గ సభ్యులు మరి కొంత మందిని ఎన్నుకొన్నారు.

కావలి తాలూకాలో హృదయ విదారక స్థితి

కావలి సెప్టెంబరు 6

నెల్లూరు జిల్లా కావలి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలని, సరసమైన ధరలకు ఆహార ధాన్యాలు అందజేయాలని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ షేక్ ఖాసిం ఒక ప్రకటనలో కోరినారు.

ఆ ప్రకటనలో యిలా ఉంది.

వ్యవసాయ పనులు పూర్తిగా పరిపోయిన నందున వ్యవసాయ కార్మికులకు తాత్కాలిక పనులు కరువయినవి. దీనికి తరగని వస్తువు పడుతూ తుదకు గత్యంతరంలేక వలసలు పోతున్నారు.

చెమ్మలోకుంటలో చుక్క నీరులేక బావులు ఎండిపోయినవి బావులు కింద పోసిన నారు మరలా మాడిపోతున్నవి. రైతాంగం పశువులను మేపులేక కుటుంబ నాటికి ఛాలినంత పిన్నా అంపివేయలేక, అయినకాడికి అమ్మివేస్తున్నారు.

సామాన్య రైతాంగం యిలా వలసలను అమ్మివేయడం మూలకంగా ఇక మీద దక్షత వర్షాలుపడ్డా వ్యవసాయం సాగే పరిస్థితి కన్పించడంలేదు.

ఆ పరిస్థితుల్లో ధరలు తారాజువ్వల్లాగా ఆకాశం అంటుకున్నవి. సరాసరిగా కావలి పట్టణంలో మంచినీటి కొరత తీవ్రంగావుంది.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే కరవు నివారణ కార్యక్రమాలు పారం భించకపోతే తీవ్రపరిణామాలు సంభవించ గలవని ఆయన తన ప్రకటనలో తెలుపుతున్నారు.

బందరు ప్రాంతంలో నాట్లు పడని స్థితి

బందరు, సెప్టెంబరు 6

ఈ సంవత్సరం బందరు తాలూకాలో వరిసంటలు చాలాదెబ్బతింటున్నాయి. కొన్ని కీలాను పాంతాలు నాట్లు పడలేదు. ముఖ్యంగా కాళ్ళపాలెం నడుపూరు, కొండేపూడి పల్లపాలు, గుండుపాలెం ప్రాంతాలలో కొన్ని భూములు నాట్లుపడలేదు నాట్లు పడినా చాలా భూములలో వరి వచ్చిపోతున్నదిగా కనబడుతున్నది. హార్వెస్టింగ్ పాలెం వాడుపరం అయిన గుళ్ళపల్లి, పోలవరం గ్రామ ప్రాంతాలలో చేలు ఎర్రబడి వరి వడబారి వచ్చిపోతున్నాయి. వందల రూపాయలు పెట్టుబడిపెట్టిన రైతులు తమ అప్పులు కూడా పూడవని ఆందోళన పడుతున్నారు 15, 18 బస్తాలు వంచే భూములు ఈ సంవత్సరం 5, 6 బస్తాలు అవుతాయో లేదో అను మానముగా వున్నది. ఈ అనావృష్టి స్థితి ఇలాగే వుంటే పైన ఉపకూరించిన గ్రామాలలో చాలా భూములలో వంట దెబ్బ తింటుంది.

సెప్టెంబరు 12 న బందరులో ఆకలి యాత్ర

సెప్టెంబరు 12 వ తేదీన ఆకలి యాత్ర జరపాలని బందరు పట్టణ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

బందరు పట్టణ కౌన్సిల్ సమావేశం పాలుర్తి సుబ్బారావు అధ్యక్షతన ఇటీవల జరిగినది.

జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ తండ్రి రామలింగయ్య జిల్లా కౌన్సిల్ విస్తృతసమావేశం రిపోర్టు యిచ్చారు.

సెప్టెంబరు 12వ తేదీ కృష్ణాజిల్లా కలెక్టరు దగ్గరకు కరువు పరిస్థితులపైనా ఆకలి ధరలపైనా ఆకలియాత్ర జరపాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పట్టణంలోని వివిధ ప్రజాసంస్థలు కార్మిక సంఘాలు ప్రజలు యాత్రలో పాల్గొనవలసిందిగా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది.

రాత్రి బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వెమూరిపల్లి శ్రీ కృష్ణ. శ్రీ పాటిబండ కోదండరామయ్య (జిల్లా నాయకులు). తాలూకా కార్యదర్శి శ్రీ కాళేశ్వరరావు ప్రసంగిస్తారు.

విద్యుత్ కార్మికులచే నిబంధనల మేరకు పని

శ్రీకాకుళం, సెప్టెంబరు 6

విద్యుత్ రెవిన్యూ కార్యాలయ ఉద్యోగులు ఈ నెల 2 వ తేదీనుండి నిబంధనల మేరకు పని ఇచ్చటమును ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తున్నారు. పట్టణంలోని వివిధశాఖల కార్మికులు వారి ఉద్యమం పట్ల సంఘీభావాన్ని వ్యక్తపరుస్తున్నారు.

తిరుపతిలో పనుల బెడద

తిరుపతి, సెప్టెంబరు 6

తిరుపతి పట్టణంలో పెద్దుపెరిగిపోయిన పనుల బెడదను నివారించేందుకు దర్యాప్తు తీసుకోవాలనీ, బావులలో నీరు తగ్గిపోతున్న దృష్ట్యా బావులలో పూడిక తీయించాలనీ, కొత్తగా బావులు తవ్వించాలనీ, ఆగస్టు 31న శ్రీ పి. యస్. గురవారెడి అధ్యక్షతన జరిగిన తిరుపతి పురపాలకసంఘ సమావేశం తీర్మానించింది.

సభలు-సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా ఉద్యోగసంఘం డైరెక్టు పెన్షను పథకం వ్యతిరేక జిల్లా రైతు కార్యకర్తల సహకార కమిటీ మొదటి సమావేశం ఈ నెల 9 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు భీమవరం వర్తకసంఘ భవనంలో జరుగుతుంది.

ప్రత్యేకాహ్వానితులు సమ్మెలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలనిగా శ్రీ దంతులూరి రామరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రైవేటు మెడికల్ ప్రాక్టిషనర్సు సంఘ ఎన్నికలు

పత్తెపర్లు, సెప్టెంబరు 6

ప్రైవేటు మెడికల్ ప్రాక్టిషనర్సు ఆర్గనైజేషను పత్తెపర్లి తాలూకా బ్రాంచి సంఘ వార్షికోత్సవం ఆగస్టు 25 తేదీన పత్తెపర్లిలో జరిగింది. గుంటూరుజిల్లా యూనిటు అధ్యక్షులు డాక్టర్ వెంకట్రావు ఉపాధ్యక్షులు డాక్టర్ నరసింహయ్య సంగీంచారు. జిల్లా యూనిట్ సెక్రటరీ డాక్టర్ జి. కె. రాజు విచ్ఛిన్న దర్యాప్తు జరిపించారు. 1958.60 సంవత్సరానికి అధ్యక్షులు డాక్టర్ డా. వెంకటరావు ఉపాధ్యక్షులు డా. కె. నాగరాజు కార్యదర్శిగా పెనుమాళ్ళు ఆంజనేయులు సంయుక్త కార్యదర్శిగా యం. భూషణం కార్యవర్గ సభ్యులు మరి కొంత మందిని ఎన్నుకొన్నారు.

బచ్చన్నపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్రమాలు

జనగాం, సెప్టెంబరు 6

జనగాం తాలూకా వెంకిరాల గ్రామానికి దగ్గరగా ఉన్న కొంత మంది తన అనుయాయులను వెంటపెట్టుకొని ఆగస్టు 9వ తేదీన నాయిని నరసయ్యను కొట్టాడు. ఈ విషయాన్ని తెలియపరుస్తూ బచ్చన్నపేట యస్ ఐ కి ఫిర్యాదు చేశారు. అందుకు యాదవ్యవసాయ యాదవకులకు ఏమాంటి దక్కతీసుకోలేదు. నరసయ్య తరఫున బలిష్ఠుల దెబ్బతగిలింది. తిరిగి యాదవ్ యాదవ 20 మంది అనుయాయులతో కలసి, గొడ్డళ్లు పట్టుకొని ఆగస్టు 18 వ తేదీన దాడి చేసినారు. సందర్భంలో తిరిగి నాయిని నరసయ్య పైదాడి చేసి కొట్టారు మొదట్లో కొట్టి మోకాలు కిక్కినట్టు పోలీసు స్టేషనుకు వెళ్ళి ఫిర్యాదు నమోదుచేశారు. అప్పుడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు యాదవుడు 50 60 మందిని వెంటపెట్టి 107 సెక్షను కింద కేసు పెట్టుటకు బదులు నన్నుతున్నట్టు తెలుస్తుంది. ఈ విధంగా పోలీసు స్టేషనుకు వెళ్ళి కేసు అల్లుటలోను లంచం తీసుకొనటం. ఫైల్ చేయకపోవటం.

బంజర్ల పట్టాలకై ఖిమాండ్

పొదిలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశంలో

పొదిలి, సెప్టెంబరు 5

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకాలో కరువు పనులు ప్రారంభించాలనీ, గంజికేంద్రాలు తెరవాలనీ పశువులకు తిండిగా మేత సమకూర్చాలనీ, తాలూకాలోని సుమారు 20 వేల ఎకరాల బంజరును పట్టాలు యివ్వాలనీ, పరిహారం తక్కువే రుణాలు యివ్వాలనీ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

పై సమావేశంలో 16 గ్రామాలనుండిన 60 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ ఇనక్ అధ్యక్షత వహించారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలు పోరాటాల ద్వారా గాని పరిష్కారంకావనీ, అందుకు సంఘాన్ని పటిష్టపరచాలని శ్రీయుతులు పి. కాశిరెడ్డి, యస్. వీరాస్వామిరెడ్డి (తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) జి. సి. యోబ్ ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

శ్రీ కాశిరెడ్డిగారు మాట్లాడుతూ, నేడు దేశంలో వున్న ఆర్థిక దుస్థితికి వ్యవసాయ కార్మికులు పడుతున్నపాట్లు, రాష్ట్రంలో నేడున్న కరువు గురించి చెప్పి, వ్యవసాయ కార్మికులు కరువుకాలంలో కరువు పనులు, చౌకడిపోలకొరకు బంజరు భూములు పొందనట్టు పంపు నిర్మాణాన్ని బలపర్చుకొని చైతన్యంతో పోరాటానికి సిద్ధమైనప్పుడే సమస్యలు పరిష్కారం కాగలవని చెప్పారు.

కూలిరేటు, దాని పరిణామ తత్వాత రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘ కర్తవ్యాలను గురించి చెప్పారు.

యస్. వీరాస్వామిరెడ్డి (తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికులు బంజరు భూములు కొరకు గ్రామాలలో పోరాడేప్పుడు గ్రామ పెత్తందార్లు అడ్డు రావడం మొదలైన విషయాలు వివరించారు.

చౌకడిపోకై విజ్ఞప్తి

తెన్నూరు, సెప్టెంబరు 6

నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా చెమ్మలూరులో వర్షాభావం వలితంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని. విద్యుత్ తగిలక విద్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ, వెంటనే చౌకడిపోవ్వాలనీ విద్యుత్ సరఫరా చేయాలనీ కోరుతూ జిల్లాకలెక్టరు గూడూరు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30న వ్యవసాయ కార్మిక సంఘం తరపున 1001 సంతకాలతో మెమోరాండం సమర్పించారు.

వ్యవసాయ కార్మికులు చేసిన సమ్మెలు ఫలితంలేక అనేక బాధలకు గురవుతున్నారనీ. కరువుసహాయం కల్పించాలనీ. విజ్ఞప్తి చేశారు.

సెప్టెంబరు 10 న దేవరకొండలో ఆకలియాత్ర

దేవరకొండ, సెప్టెంబరు 6

దేవరకొండ తాలూకాలో వ్యాపించివున్న కరువుపరిస్థితికి ప్రభుత్వం చే గుర్తింపజేయుటకు సెప్టెంబరు 10 వ తేదీన పెద్ద ఎత్తున ఆకలియాత్ర జరుపుటకు తాలూకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం నిర్ణయించింది.

'విశాలాంధ్రకు వివాహ కానుక

నెల్లూరు, సెప్టెంబరు 6

నెల్లూరుబోస్ నగరులోని కాపురస్తులు శ్రీ విజేశం రామరాజు తన సోదరుడు శ్రీ అంజనేయులు. సాత్రి గారల వివాహ సందర్భంగా విశాలాంధ్ర దినపత్రికకు కానుకగా రూ. 5/- (అయిదు రూపాయలు) బహుమతి యిచ్చారు.

హైకోర్టుస్టే ఉత్తర్వు లెక్కచెయ్యని స్కూలుమేనేజిమెంటు

భీమవరం, సెప్టెంబరు 6

ఎర్రగడ్డపాలెం వరిజిలా భీమవరంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు మెనేజిమెంటు క్రింద నడపబడుతున్న జూనియర్ కాలేజీ రంగస్థలమైయిన హైస్కూలులో హైకోర్టు ఉత్తరువులను కూడా ఖాతరు చెయ్యని తీవ్ర పరిస్థితి ఏర్పడింది.

1965 మే 5 వ తేదీకి 55 సంవత్సరాలు నిండి తాయనే కారణంతో ఒక ఉపాధ్యాయునికి పైహైస్కూలు మేనేజిమెంటు ఏప్రిల్ 5 వ తేదీన ఉద్యోగం నుండి తొలగిస్తూ నోటీసు యిచ్చింది.

ఆ ఉపాధ్యాయుడు ఏప్రిల్ 26 న హైకోర్టులో రిట్ దాఖలుచేశారు. స్టే ఉత్తరువు యిచ్చింది. కాని మేనేజిమెంటు ఆ ఉపాధ్యాయుణ్ణి యింతవరకు ఉద్యోగంలోకి తిరుగులేదు దీనిపై ఆ ఉపాధ్యాయుడు డి. ఇ. ఓ. రాష్ట్రవిద్యాశాఖకు కూడా మరి న పెట్టినా యిచ్చినా మేనేజిమెంటును, హెడ్ మాస్టరును, విద్యాశాఖ కార్యదర్శిని డి. ఇ. ఓ. విద్యాశాఖ కార్యదర్శిని నోటీసులూడా యిచ్చినా యింతవరకు పరిణామం భూజ్యం.

స్కూలు మేనేజిమెంటు మరొక ఉపాధ్యాయుడుకూడా ఉద్యోగంలోంచి తొలగించుటకు ప్రయత్నిస్తుంది. ఆయన కూడా హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.

డి. ఇ. ఓ. ఉపాధ్యాయుడు స్కూల్ మేనేజిమెంటు కమిటీలో సభ్యులై వుండగా మేనేజిమెంటు మీద అక్రమంగా ఎలా వ్యవహరించగలరో చూడాల్సిందే.

అదే విధంగా ఒక ఉపాధ్యాయుని డి. ఇ. ఓ. యిచ్చిన సస్పెన్షను ఎత్తివేస్తూ కూడా యిచ్చినా యిచ్చకం చేసినట్లు తెలుస్తోంది. పైపెచ్చు ఆ వ్యవహారాలపై వెంటనే వివరణ అడిగి, మేనేజిమెంటుపై దర్యాప్తు జరిపి ఉపాధ్యాయుడి పట్ల న్యాయం కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

బచ్చన్నపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్రమాలు

జనగాం, సెప్టెంబరు 6

జనగాం తాలూకా వెంకిరాల గ్రామానికి దగ్గరగా ఉన్న కొంత మంది తన అనుయాయులను వెంటపెట్టుకొని ఆగస్టు 9వ తేదీన నాయిని నరసయ్యను కొట్టాడు. ఈ విషయాన్ని తెలియపరుస్తూ బచ్చన్నపేట యస్ ఐ కి ఫిర్యాదు చేశారు. అందుకు యాదవ్యవసాయ యాదవకులకు ఏమాంటి దక్కతీసుకోలేదు. నరసయ్య తరఫున బలిష్ఠుల దెబ్బతగిలింది. తిరిగి యాదవ్ యాదవ 20 మంది అనుయాయులతో కలసి, గొడ్డళ్లు పట్టుకొని ఆగస్టు 18 వ తేదీన దాడి చేశారు. సందర్భంలో తిరిగి నాయిని నరసయ్య పైదాడి చేసి కొట్టారు మొదట్లో కొట్టి మోకాలు కిక్కినట్టు పోలీసు స్టేషనుకు వెళ్ళి ఫిర్యాదు నమోదుచేశారు. అప్పుడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు యాదవుడు 50 60 మందిని వెంటపెట్టి 107 సెక్షను కింద కేసు పెట్టుటకు బదులు నన్నుతున్నట్టు తెలుస్తుంది. ఈ విధంగా పోలీసు స్టేషనుకు వెళ్ళి కేసు అల్లుటలోను లంచం తీసుకొనటం. ఫైల్ చేయకపోవటం.

ఆంధ్రప్రదేశ్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

అకివీడు, సెప్టెంబర్ 6

పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ అడేపాలు సారం, స్థానిక పంచాయితీ కార్యాలయంలో రెండు రోజులుగా కుటుంబనియంత్రణకార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జి. రామారావు, కానిటరీ యిన్‌స్పెక్టర్ శ్రీ టి. వి రెడ్డి ఆధ్వర్యంలో నందిగామతో సహా పలు గ్రామంలో పలు గృహాలకి తిరిగి ప్రజలకు వివరించారు. పురుషులకు 25 వేల్లు అపరేషనులు ఏలూరు సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా॥ శ్రీ కె. జి రామకృష్ణ చేశారు.

విద్యుత్ కార్మికుల సమావేశం

గుత్తి, సెప్టెంబరు 6

అనంతపురంజిల్లా గుత్తిలో ఆగస్టు 28 న గుత్తి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ శక్తి పనివారి సమావేశం జరిగింది. దాదాపు 80 మంది కార్మికులు వివిధ ప్రాంతాల నుండి హాజరైనారు.

ఈ సమావేశంలో డివిజనల్ కార్యదర్శి శ్రీ రామన్న రాయలీసు ప్రాంతీయ కార్యదర్శి శ్రీ పి. యస్. నాగేశ్వరరావు మాట్లాడినారు.

శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ యస్. యం. ఆర్. కార్మికులకు తగ్గించిన జీతాలు పునరుద్ధరించుటకు, సీనియారిటీ ప్రకారం హెల్పరుగా ప్రమోషను యిస్తుంటే దానికి యూనియన్ నాయకులు స్థిర సంకల్పంతో పనిచేయాలని. కార్మికులతో నాయకులు పన్నుహిత సంబంధాలు పెట్టుకోవాలనీ రాష్ట్రాన్ని పనివారందరు ఓ. ఎస్.ఎస్.లో నిర్బంధపరిచేయడం డివిజనల్ సీనియారిటీ ప్రకారం చేయడంవల్ల అక్రమాలు జరుగుతున్నాయనీ. సక్రమంగా సీనియారిటీ ప్రకారం ఇవ్వగలరని చెప్పారు. రిపైర్డ్ క్వాలిఫైడ్ పర్సన్స్ అమలుజరుపుటకు డిపార్టుమెంటు కేడరు కార్మికులకు ఈ విధంగానే అమలు జరగాలనీ వారిని కూడా ఓ. ఎస్. యస్. లోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో కొన్ని తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించుకూ శ్రీ పి. రంగన్నను డివిజనల్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. శ్రీ రామన్న వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్‌లో విమాన రాకపోకలకు అంతరాయం

హైదరాబాద్, సెప్టెంబరు 6

బొంబాయి నుండి హైదరాబాదుకు ఉదయం 7.05 గంటలకు చేరుకోవలసిన భారత విమాన సంస్థకు చెందిన విమానం వాతావరణం దాదాపు నలుదిక్కుల దీనం పేట విమానాశ్రయంలో దిగకాక, మద్రాసుకు తిరిగి వెళ్ళిపోయింది

ఆ విమానం దీనంపేట విమానాశ్రయంపై అర్ధగంట పాటు సుమారు తిరిగి, దిగవలసిన పోలు స్పష్టంగా కానరానందున మద్రాసుకు వెళ్ళి అర్ధరాత్రివేళ హైదరాబాదుకు తిరిగి వచ్చినట్లు తెలియవచ్చింది.

అంతర్గతాల్లోను, పరిసర ప్రాంతాల్లోను యీ సాయంత్రం రెండు గంటలపాటు కుంభవృష్టిగా వర్షంపడినట్లు తెలుస్తోంది.

హుస్నాబాలో వరదల వల్లరు 10 కోట్ల పంట ధ్వంసం

కరీంనగర్, సెప్టెంబర్ 6

హుస్నాబాలో ఇటీవల సంభవించిన వరదలవలన రు. 10 కోట్ల విలువగల పంట ధ్వంసమైందని హుస్నాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బద్రీలాల్ నేతృత్వంలో ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

937 గ్రామాలలో 8 లక్షల 15 వేల ఎకరాలలో పంట నష్టాలు సంభవించినట్లు ముఖ్యమంత్రి అన్నారు.

వరదలకు గురైన ప్రాంతాలలో తక్కావీ రుణాల సహాయము వాయిదా వేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అయన చెప్పారు.

వరద బాధితులకు సహాయార్థంగా రు. 2 కోటి మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని కోరామని అన్నారు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రు. 61 లక్షలు మంజూరు చేసిందనికూడా చెప్పారు.

ఢిల్లీ ఉపాధ్యాయుల నిరసన దీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

ఢిల్లీ ఉపాధ్యాయ సంఘ సంయుక్త సమితి కార్యవర్గ సభ్యులతోపాటు నేటి సాయంత్రం పదుపున ఉపాధ్యాయుల రాజ్ ఘాట్ నుండి 24 గంటలపాటు నిరాహారదీక్ష ప్రారంభించారు.

అధ్యాపకులపట్ల ఉపాధ్యాయుల స్థితి గతులపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న అలక్ష్యం పట్ల నిరసన సూచకంగా తాము నిరాహార దీక్ష పూనామని, సెప్టెంబరు 5 న జరగబోయే ఉపాధ్యాయ దినంలో తాము పాల్గొనబోవటం లేదని ఉపాధ్యాయ సమితి ప్రతినిధి ఒకడు చెప్పాడు.

తాడేపల్లిగూడెంలో రిక్షా పుల్లర్స్ సహకార సంఘం స్థాపనకు నిర్ణయం

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 6

తాడేపల్లిగూడెం ప్రాంతీయ రిక్షా వర్కర్సు యూనియన్ సమావేశం ఆగస్టు 27 వ తేదీన జరిగింది.

యూనియన్ పశ్చిమగోదావరి వర్కర్సు రోజూ ఎదుర్కొంటున్న బాధలను గూర్చి సుదీర్ఘ ప్రసంగించారు.

శ్రీ యం. వి. గోపాలరావు పీఠాధిపతిగా రిక్షా పుల్లర్స్ కోఆపరేటివ్ సొసైటీ స్థాపించుటకు దరఖాస్తు ను ఆపరేటివ్ రిజిస్ట్రారుకు పంపుటకు నిర్ణయించారు.

శ్రీకాకుళం జిల్లా షెడ్యూలు తరగతుల సంక్షేమ సంఘం

శ్రీకాకుళం, సెప్టెంబరు 6

శ్రీకాకుళం జిల్లాలోని వివిధ తాలూకాలనుండి చెందిన షెడ్యూలు తరగతుల ఉద్యోగులు శ్రీ జి. బాబూరావు

ఖాదిల్కార్ రాజీ యత్నాలు విఫలం

ప్రధాని జోక్యానికి ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీ కొల్లాట్కార్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

45 రోజులుగా కొనసాగుతున్న వార్తా పత్రికల ఉద్యోగుల సమ్మె పరిష్కారానికై లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ చేసిన ప్రయత్నాలు గుత్త పత్రికల యజమానుల మంకుపట్టు ఫలితంగా విఫలమైనవి.

మధ్యవర్తి తీర్పుకు, ప్రాతిపదికలకు వేతన సంఘ సిఫార్సుల అమలుకు సంబంధించిన షెడ్యూలు తన ప్రతిపాదనల్లో పేర్కొన్న డాట్‌వర్కర్ల వర్గీకరణను వార్తా పత్రికల యజమానులు అంగీకరించ లేదని నేటి రాత్రి ఇక్కడ పత్రికాగోష్ఠిలో శ్రీ ఖాదిల్కార్ ప్రకటించాడు.

ప్రెస్సు అసోసియేషన్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆనంద్‌బజార్ పత్రిక, స్టేట్స్‌మన్, హిందుస్థాన్ టైమ్స్, ప్రీస్ట్రెస్ జర్నల్ తరఫున శ్రీ జె. యం. డి. సౌజా తమ అసంతృప్తిని ఖాదిల్కార్‌కు తెలిపారు.

"యజమానులు తమ అభిప్రాయాన్ని పునఃపరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నారని ఎడంతో నా ప్రయత్నాలు ముగింపుకు వచ్చినట్టే"అని శ్రీ ఖాదిల్కార్ చెప్పాడు.

ఖాదిల్కార్ ప్రతిపాదనలను యజమానులు అంగీకరించకపోయడానికి కేంద్ర సమాచారమంత్రి శ్రీ కె. కె. షా ఇంకా ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలియచేస్తున్నారు.

"వార్తా పత్రికల యజమానులకు నేను సూచించిన రాజీ ప్రతిపాదనలు, వారి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలకు వ్యత్యాసం చాలావుంది. వివాద పరిష్కారానికి నా ప్రయత్నాలు పరిపక్వత కాలేదని నేను భావిస్తున్నాను"అని ఆయన నేటి సాయంత్రం యు. ఎన్. ఐ. కి చెప్పాడు.

యజమానులు, ఉద్యోగుల ప్రతినిధులతో తాను దీర్ఘ సంభాషణలు జరిపిన తదుపరి తన ప్రతిపాదనలను యాజమాన్యం అయన చెప్పాడు.

తన ప్రతిపాదనలు సహేతుకమైనవని వాటికి యజమానులు వక్రముంగా జవాబిస్తే ఉద్యోగులచే ఒప్పించడానికి తాను కి ప్రయత్నింతవచ్చునన్నాడు.

85 శాతం నుండి 90 శాతం వరకు జరగాలి.

ఉద్యోగుల తరగతుల విభజన యూనియన్లతో సంప్రదించిన అనంతరమే జరపాలి.

తరగతుల విభజన ఆమోదించకపోతే వారికి 1 వ అంశం ప్రకారం వేతనాలివ్వాలి. అంగీకారం కుదుర్చకపోతే 10 వ అంశం ప్రకారం మధ్యవర్తిత్వ తీర్పుకు పంపాలి.

వివాదంలో ఉన్న తరగతుల విషయంలో మధ్యవర్తి తీర్పు వచ్చేవరకు వేతనసమస్య నిర్ణయానికి 80 శాతం చెల్లించాలి.

పాత ఇన్‌క్రిమెంటులను 1937 అక్టోబరు 15 వ తేదీ నుండి చెల్లించాలి. అయితే ఏప్రిల్ మంత్ కు మాత్రం 1961 జూలై ఒకటి.

జర్నలిస్టులకు అత్యధిక వేతనం రు.1850; సమ్మె కాలాన్ని శెలవుగా పరిగణించాలి.

తాని తర్వాత జరిపే చర్చలను ప్రభుత్వ కార్మికశాఖ అధికారి కార్యక్రమాన్ని శ్రీ డి. ఎస్. నాయక్ కూడా ఉన్నారని. కాబట్టి ఈ ప్రతిపాదనలా రహస్యమేమి లేదని ఖాదిల్కార్ అన్నాడు.

సమ్మెకాలాన్ని శెలవుగా పరిగణించడానికి యజమానులు తిరస్కరించారు.

1933 జనవరి 1 నుండి అన్ని పత్రికలు ఒప్పందాన్ని అమలు జరుపుతామని, అనంతరం 5 సంవత్సరాల వరకు ఉద్యోగులు కిం అనుకుండా ఒప్పందానికి కట్టుబడి ఉండాలని యజమానులు ప్రతిపాదిస్తున్నారని ఖాదిల్కార్ అన్నాడు.

వేతనసంఘ సిఫార్సులను సమర్థవంతర్తృత్వ తీర్పుకు పంపకపోయినట్లయితే ఆ నిర్ణయాలను వెంటనే సమర్థితో అమలు పర్చడమనేది జరగదని తాను అభిప్రాయ పడుతున్నానని ఖాదిల్కార్ అన్నాడు.

కొల్లాట్కార్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

"ఖాదిల్కార్ గావించిన ప్రతిపాదనలు అతని వ్యక్తిగత ప్రతిపాదనలు తప్ప అవి ఉద్యోగుల ఫెడరేషన్‌వి కావు. వాటిని ఫెడరేషన్ సమ్మతించనూ లేదు, తిరస్కరించనూ లేదు" అని అఖిలభారత వార్తాపత్రికల ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొల్లాట్కార్ నేడిక్కడ స్పష్టపరిచారు.

"ఈ ప్రతిపాదనలను యజమానులు అమోదించినట్లయితే వాటి ప్రాతిపదికపై సంప్రదింపులు జరపటానికి వీలుకలిగేది, అదీగాక ప్రతిపాదనలనుకూడా చాలా అభివృద్ధి పర్చాల్సిన అవశ్యకత ఉన్నది" అని శ్రీ కొల్లాట్కార్ అన్నారు.

ఖాదిల్కార్ ఈ వివాదంలో కలుగచేసుకుని పరిష్కరించాలని ఫెడరేషన్ కోరుకోంది. అయితే యజమానులు ఇందుకు వ్యతిరేకిస్తున్నారు.అని శ్రీ కొల్లాట్కార్ చెప్పాడు.

ఖాదిల్కార్ ప్రతిపాదనలు

వార్తా పత్రికా ఉద్యోగుల సమ్మె పరిష్కారం నిమిత్తం ఖాదిల్కార్ తాను పత్రికా యజమానులకు గావించిన ప్రతిపాదనలను వాటిపై యజమానుల సమాధానాలను పత్రికలకు విడుదల చేశారు.

10 అంశాలుగల్గిన కొల్లాట్కార్ ప్రతిపాదనలో వివాదాస్పదమైన వాటిని ప్రభుత్వం నియమించిన మధ్యవర్తి తీర్పుకు సమర్పించాలని 10 వ అంశంగా పేర్కొన్నారు. మధ్యవర్తి నిర్ణయాన్ని లేక ప్రస్తుతం అమలుచేస్తున్న హైకోర్టు ఇడియే వుండాలి. ప్రతిపాదనలు ఈ క్రింది విధంగా వున్నాయి.

వేతన సంఘ నిర్ణయాల అమలు

బెందపూడి హత్యకేసు

శ్రీ మద్దుకూరి జోగారావు సాక్ష్యం

రాజమండ్రి, సెప్టెంబరు 5

బెందపూడి సర్పంచ్ హత్యకేసు విచారణ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి కోర్టులో 43 వ ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ మద్దుకూరి జోగారావు విచారణ నేడుకూడా కొనసాగింది.

గ్రామ మున్సిఫ్ అయిన శ్రీ జోగారావు సాక్ష్యం యిస్తూ ఎలక్ట్రికల్ అభిప్రాయం యింకనీర్ ఎ.వి.ల్ లైట్లను పరిశీలించినప్పుడు తానక్కడికి వెళ్ళానని చెప్పాడు.

రెండు విద్యుత్ తీగలు ముక్కలు, గాల్వనైజ్డ్ వైర్ ముక్కలను పోలీసులు తీసుకువెళ్ళారని అన్నాడు.

ఇంకా యిలా చెప్పాడు:

"నా సమక్షంలోనే ఆ యింటి ఫ్రాంటాలను తీశారు. ఆ యింటి ప్లానును కూడా గీసుకున్నారు. మృత లెనిన అప్పారావు నా దగ్గర ఇందుకు. గత ఆదివారం నా బిల్లెమ్మ కాకినాడలో నివాసం వుంటూంది

పరిపోయిన అప్పారావుతనను బిల్లెమ్మ యింటికి వెళ్ళమన్నాడేగాని, పెనుగులాడి అప్పారావు యింటికి బిల్లెమ్మ తనంతగా కానుందా ఎప్పుడైనా వస్తుందేమ బిల్లెమ్మ కాకినాడలో వుండడం అప్పారావుకు యిష్టం లేదు. ఆమెకు ఆయన డబ్బు యివ్వాల్సిన అవసరం కాదు. అతన్ని కాకినాడనుంచి వెళ్ళమని బిల్లెమ్మ బలవంతం చేస్తుండేది. అందుకు అప్పారావు అంగీకరించలేదు.

తనమీద డబ్బుకోసంనాకా వేసుకుని మిర్చి జగన్నాథమ్మను ప్రోత్సహించాడని మంగమ్మ నాతో చెప్పింది. జగన్నాథమ్మ వద్ద మంగమ్మ డబ్బు తీసికున్నది. అప్పారావుకు రు. 25 లక్షలిలువచేసేటట్టయితే వంద బాకీ గుండే 3 వేల ఇస్తాను. లేకపోతే 14 వందల ఐదాల ధాన్యం అప్పారావుకు పంపిస్తుంది. డబ్బు దుబారా జేయడం అంటే అప్పారావు గిట్టదు. గత జనవరి ఎన్నికల్లో మంగమ్మ శ్రీ కొత్తా జగన్నాథరావుకోసం పనిచేసింది. తుని బారిస్టరుకు అప్పారావు పనిచేశాడు.

గత సదేండ్లుగా అప్పారావు గ్రామసందాయతి సర్పంచ్ పదవికి పోటీలేకుండా ఎన్నికవుతున్నాడు గత ఆరేండ్లుగా మంగమ్మ చుట్టగ్గా రాజమండ్రిలో పార్టీలు జరుగుతున్నది. చుట్టుపక్కల ప్రాంతంలో ఆమెకు పేరు బాగుంటుంది, అప్పారావుకు గ్రామస్థులంతా బాగా అభిమానిస్తారు.

ముద్దాయిలకరవు న్యాయవాది శ్రీ కృష్ణలకు జవాబులు చెప్పా సాక్షి యిలా చెప్పాడు:

"ముత్యాలరావు భూమిలో చెరకు వంట వూర్తిగా పోయింది. ఆ సంబంధాల ఆయనకు ఏమీ లేదు.

బిల్లెమ్మ తనకు చెందిన 32 ఎకరాల పొలాన్ని (యండవరి) నాగుంపల్లి మ్యూస్‌కు అమ్మి కాకినాడలో భవనం కట్టింది. బెందపూడి పంచాయతీ సమితి కార్యాలయాన్ని చేయడానికి తీసుకునేవరకూ కి తను రు. 25 వేలు ఇచ్చి పట్టాసని, మంగమ్మనాతో చెప్పింది.

అప్పారావు చనిపోగానే ఆయన బంధువులు, అప్పారావుకు చెందిన డబ్బుగాని, బంగారం గాని తీసుకు వెళ్ళలేదు.

అనుకూలమైన పరిస్థితుల్లో చైనాతో చర్చలకు సిద్ధం

విదేశీ విలేకరులతో చిన్నా విందులో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

సరిహద్దులోనా వాతావరణం, అనుకూలమైన పరిస్థితులు వున్నపక్షంలో చైనాతోను లేదా మరేదేశంతోనైనా సంభాషణలకు భారతదేశం ఎల్లప్పుడు సిద్ధమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

ప్రధాని గౌరవార్థం విదేశీ విలేకరుల అసోసియేషన్ ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ అమె ఇలా అన్నారు. చైనాతో సంభాషణకై భారతదేశం ఏ విధమైన అహ్వానాన్ని పంపలేదన్నారు.

సరిహద్దులో వాతావరణం అంటే మీద ప్రాయం ఎముకున్న ప్రశ్నకు జవాబిస్తూ, సాంస్కృతిక ఎన్నడు వాతావరణం, పెకింగ్ లోని భారత రాయబార కార్యాలయంపై రాళ్ళు విసిరడం వంటి హింసా సంఘటనలకు బాధ్యులెందుకు దోషులవడం కాదాలని చెప్పారు.

"ప్రస్తుతం" పెకింగ్‌కు రాయబారిని పంపే ఉద్దేశం భారతకు లేదని అమె చెప్పారు.

జెనీవా సమావేశాలు పరిణామాలపై ప్రశ్నలకు అమె జవాబిస్తూ, ఆ సంక్షోభం ప్రపంచ యుద్ధ వాతావరణాన్ని తగ్గించిందని అన్నారు.

భద్రతా సంబంధాలు ప్రశ్నలను బట్టి ప్రభుత్వం యుద్ధవాతావరణం సృష్టించుకున్నదన్నారు.

పోలియట్ ప్రధాని కొసిగిన్ పంపిన లేఖలో ఏమైనా హామీలిచ్చారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ అమె ఒక్కటి ఒక వ్యక్తి విషయం కాదన్నారు. ఒక ప్రత్యేక పరిస్థితిని ఎలా నిర్వహించాలో అని చూడవలసిన వారిపు వుంది (కొసిగిన్, జాన్సన్) అని అమె చెప్పారు.

కొసిగిన్ తనకు వ్రాసిన లేఖ కేవలం భారత్‌లో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించినదేనని అమె చెప్పారు.

జెకోస్లావకియాకు సంబంధించినంత తాకా వార్తలను ఆ లేఖ తెచ్చిన దూత తనకు వివరించాడు.

జెకోస్లావేకియాలో సామూహిక శిక్షణ చేయబడుతున్నదనుకు సోవియట్ యూనియన్‌ను అంతించే తీర్మానం పై భద్రతా సంఘంలో ఓటింగ్ సందర్భంగా భారతదేశం ఎలాగు గ్రహించుకుందన్న ప్రశ్నకు జవాబిస్తూ, "అదసు దినమైనా పరిష్కరిస్తుందని గాని, జెకోస్లావకి నా ప్రజలకు సహాయపడుతుందని గాని మనం యోచించలేదు" అని అన్నారు. సైన్యాల ఉపసంహరణ, జెకోస్లావేకియా వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం వుండకుండా వుండటం తమ స్వంత ప్రయత్నాన్ని కలిగి వుండేందుకు అదేశ ప్రజలకు స్వేచ్ఛనిచ్చి తమ పద్ధతిలో వలసిన మార్పులు అవి చెప్పారు.

జెకోస్లావకియా జనసంఘ, స్వతంత్ర పార్టీల అభ్యర్థి ప్రకటన

ప్రాగ్, సెప్టెంబరు 5

పార్లమెంటు పదవులకు జరిగిన జెకోస్లావేకియాలో సోవియట్ జోక్యం అని చెప్పబడేదానికి జనసంఘ్, స్వతంత్ర పార్టీలు వంటివారికి ప్రయోజనాలతో, ఆందోళనాయని తాను అభిప్రాయ పడుతున్నానని. ఈ అభిప్రాయం సరైనదేమో తెలుసుకోవడానికి తాను ఎదురుచూస్తున్నాను పోలియట్ విలేకరి ఒకరు అడిగాడు.

ఇది పార్లమెంటు పదవుల సంవత్సరంలోనే వస్తీకరించబడింది జెకోస్లోవేకియాలో ఆర్థిక సహకారానికి 10 రోజుల క్రితమే విడుదల తెలియచేయబడినదా కాదో వున్నాడని అని ప్రశ్నించినప్పుడు నాంతో చెప్పాడు.

జెకోస్లోవేకియా కాంగ్రెస్ పార్టీ ముందు తన నాయకత్వం దారితప్పకుండ కొద్దిగా యిబ్బందులు పడ్డాడు.

పోలియట్ అనుకూల దేశాలలో తాను ఉపన్యసిస్తున్న పద్ధతులలో అన్నిప్రాంతాలలో విభిన్న రంగాలలో, సమ్మిళిత సహకారానికి దోహదం చేయగలదన్న అభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

అమెరికా పర్యటన వార్త త్రోసివేత

తనకు వాషింగ్టన్ వెళ్ళే ఉద్దేశ్యం లేదని చెప్పాడు. ఆ విషయాన్ని పత్రికల వార్తల్లో చూశాడు చూస్తున్నాడు. న్యూయార్క్‌లో ఒక రోజు మాత్రం ఆగుతానని. సాధ్యమైనంత త్వరలో తిరిగి రావడానికి ప్రయత్నిస్తున్నాను. ఆ వ్యవసం అందజేసే వాషింగ్టన్ పర్యటనా అనుమతిని జవాబిస్తూ ఆక్కడకు వెళ్ళడం చాలా కష్టమని. తన సహచరులను పాడిగించుకోవలసి వస్తున్నదని.

వచ్చే జనవరిలో లండన్‌లో జరిగే కామన్వెల్త్ దేశాల ప్రధానుల సభలో తాను పాల్గొనాలని వాస్తవమన్నారు.

హిందూ మహాసముద్రం ఉద్రిక్తతకు దూరంగా శాంతియుత ప్రాంతంగా వుంటాయని భారత్ కోరుకున్నదని శ్రీమతి గాంధీ చెప్పారు.

ఆగ్నేయాసియా నుండి బ్రిటిష్ దళాల ఉపసంహరణ ఆ ప్రాంతంలో కొన్ని మార్పులను తెస్తుందన్నారు. ఒక విధంగా అది చిక్కులను కలిగిస్తుంది. మరో విధంగా ఆ ప్రాంతంలోని దేశాల స్వావలంబనకు, ఒక దానిపై మరొకటి ఆధారపడటానికి అవకాశాలు ఏర్పడతాయని అని ప్రధాని చెప్పారు.

పశ్చిమాసియా పరిస్థితిని ప్రస్తావిస్తూ దూర శాంతి ప్రతిపాదిత దాటంగా ప్రయత్నాలు వలిస్తాయని అశించామన్నారు. ఏదో విధంగా ఏదో ఒక పరిష్కారం కనుగొనవలసి వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

రు. 262 కోట్లతో హర్యానా అల్లవ పంచవర్ష ప్రణాళిక

చండీగఢ్, సెప్టెంబరు 5

హర్యానా రాష్ట్ర ప్రభుత్వం రు. 262 కోట్లతో నాలుగవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను తయారుచేసింది. ప్రభుత్వం తాను చేసిన ప్రణాళిక ముసాయిదాను, సెప్టెంబర్ 11 వ తేదీన సమావేశమవుతున్న రాష్ట్ర ప్రణాళిక బోర్డు పరిశీలించి, తుది నిర్ణయాలను చేస్తుంది.

రెండు సంవత్సరాల క్రితం ప్రణాళిక సంఘం రు. 184 కోట్లు రాష్ట్ర ప్రణాళికను ఆమోదించింది. వెనుకటి నాలుగు రాష్ట్ర అవసరాలకు ప్రణాళిక సంఘం ఆమోదించిన మొత్తం సరిపోదని రాష్ట్ర ప్రణాళిక వేత్తలు తెలియచేశారు.

ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక ముసాయిదాను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ అధ్యక్షతవహించిన పరిపాలనవిభాగ కార్యదర్శుల సమావేశంలో తయారుచేశారు. ప్రణాళిక మొత్తంలో, పీటి పాదనలు, ఎలక్ట్రిసిటీ మొత్తం రు. 133 కోట్లు కేటాయించారు.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక హర్యానాకు కష్టమైనదని. అందువలన ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ ఓం ప్రకాశ్ యు. యస్. ఐ విలేకరికి తెలియచేశారు. ధారా సంగల్ రుణాలన్ని తిరిగి చెల్లించ బడేలోపలనే 1973 వ సంవత్సరం తదనంతర హర్యానా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదిగి నిలదొక్కుకుందని ఆయన అన్నారు. 1973 నాటికి 45,00,000 యూనిట్ల ధాన్యానికి పీటి పథకం కొరకు కేటాయించబడుతుంది. నగరం ప్రాంతంలో కలిసే పీటికి ఉపయోగించుకోవలసి వస్తే మరొక 30 లక్షల యూనిట్లు కూడ పీటి సరఫరా చేయబడుతుంది.

కంకిపాడులో ఆకలి యాత్ర

కంకిపాడు, సెప్టెంబరు 5

కృష్ణా జిల్లా కంకిపాడులో సెప్టెంబరు 9 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఆకలి యాత్ర జరుపుతుంది. పేదలాదిగా ప్రజలు పాల్గొని ప్రదర్శనను జయప్రదం చేయవలసిందిగా బ్లాక్ కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది.

మైసూర్ స్పీకర్‌గా కొత్వాల్ ఎన్నిక

బెంగుళూరు, సెప్టెంబరు 5

మైసూరు శాసనసభ స్పీకర్‌గా శ్రీ ఎస్. డి. కొత్వాల్(కాంగ్రెస్) నేడు ఎన్నికయ్యారు.

శ్రీ కొత్వాల్ ఎన్నిక జరిగినప్పుడు శాసనసభలో ప్రతిపక్ష సభ్యులెవరూ లేరు. సహకార సంఘాలపై కంట్రోలును సంబంధించిన ఒక ప్రకటన విషయమై వాడి అంతకుముందే వాకౌట్ జరిగింది.

శాసనసంబంధి ఛైర్మన్‌గా శ్రీ కె. కాంతప్పశెట్టి (కాంగ్రెస్)కూడా నేడు ఎన్నికయ్యారు పోటీ పడుతూ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బాలకృష్ణగౌడ్ నామినేషన్లు, ప్రతిపాదనలు లేనందు కారణంతో తోసివేయబడింది.

గత సంవత్సరంకన్న 24 శాతం ఎక్కువ ఖనిజోత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో రు. 28.5 కోట్ల విలువగల ఖనిజాలను ఉత్పత్తి చేయటం జరిగింది. జనవరి మాసంలో రు.28.4 కోట్ల విలువగల ఖనిజాలను మాత్రమే ఉత్పత్తి చేయబడింది. భారతగనుల శాఖ తయారు చేసిన లెక్కలలో వెల్లడైంది.

ఈ సంవత్సరం మొదటి నెలలో మొత్తం రు. 52.9 కోట్ల విలువ ఖనిజాలను ఉత్పత్తి చేయటం జరిగింది. ఇది గత సంవత్సరం ఇదే కాలంలో ఉత్పత్తి చేసిన దానికంటే 24 శాతం ఎక్కువ.ఇందులో పెట్రోలియం, ఇతర చిన్న ఖనిజాల లెక్కలను చేర్చలేదు.

90 శాతం రక్షణ ఉద్యోగుల సంసిద్ధత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

రక్షణశాఖ ఉద్యోగులలో 90 శాతం కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు సెప్టెంబరు 19 తేదీ సమ్మెకు అనుకూలంగా ఓటు చేశారు.

సెప్టెంబరు 19 వ తేదీ సమ్మెను జయప్రదం చేసేందుకు ఉద్యోగులు దృఢసంకల్పం సమ్మె బ్యాలట్ వలన వెల్లడైందని పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. యమ్. జెర్జీ, శ్రీ యస్. యం. జోషి, శ్రీ కె. జి. శ్రీవాస్తవ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు నేడు విలేకరులకు ప్రకటనలో పేర్కొన్నారు.

వనస్పతి ధర పెంపుదల

బొంబాయి, సెప్టెంబరు 5

వనస్పతి ఉత్పత్తిదార్లు వనస్పతి ధరను కిలోకు 50 పైసలుండి 74 పైసల వరకు పెంచారు. ఈధరలు రేపటి నుండి అమలులోకి వస్తాయి.

దక్షిణ మండలంలోని 2 కిలోల వనస్పతి డబ్బా 9.59. 4 కిలోల డబ్బా 58.31 లకు రేపటినుండి అమ్మబడుతాయి.

రైతులకు విత్తనాల కార్పొరేషన్ ద్రోహం

రాజస్థాన్ శాసనసభలో ప్రతిపక్షాల విమర్శ

జైపూర్, సెప్టెంబరు 5

జాతీయ విత్తనాల కార్పొరేషన్ సరఫరా చేసిన మేలిమి తక్కువ విత్తనాల వలన, రాష్ట్రంలో దాదాపు 5 వేల యకరాలలోనంట నష్టం అయిందని, తన స్థానాన్ని ప్రభుత్వంలైతు లయినట్టయితే పరిహారం చెల్లించాలని రాజస్థాన్ శాసన సభకు మంత్రి సమావేశంలో సామాజిక తీర్మానం పై వివరించిన సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రామకిషన్ డిమాండ్ చేశారు.

జాతీయ విత్తనాల కార్పొరేషన్ సరఫరా చేసిన విత్తనాలు మేలిమి తక్కువ అయిన వని కొనుగోలు చేసేముందు ప్రభుత్వం జరిపిన పరీక్షలో వెల్లడైందని కాల్-అటెన్షన్ తీర్మానం పరంగా ఒక ప్రకటన చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రామ్ తెలియచేశారు.

వ్యవసాయదారుల నుండి వచ్చిన ఆరోపణలపై, విత్తనాలను మరొకసారి పరీక్ష చేయటం జరిగింది. విత్తనాల కార్పొరేషన్ విత్తనాలలో మొంతెశాతం వుండవలసిన 75 శాతం కనీస శక్తికన్నా తక్కువగా నున్నా నుండి 37 శాతం శక్తి మాత్రమే వుందని శ్రీ రామ్ తెలియచేశారు. ఈ విత్తనాలను రాష్ట్రప్రభుత్వం విల్వచేసినందువలన విత్తనాల కార్పొరేషన్‌ను ఎలాంటి బాధ్యత వుండదని అన్నారు.

ప్రస్తుత అనుభవమను దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వం విత్తనాలను కొనుగోలు చేసేముందు, స్వతంత్రంగా పరీక్షిస్తుంది. విత్తనాల కార్పొరేషన్ నుండి మొత్తం సుమారు 1.10 లక్షల విలువగల విత్తనాలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని శ్రీ రామ్ తెలియచేశారు.

మిలిటరీ సర్వీసు ఉద్యోగులఆమోదం

సెప్టెంబర్ 19 సమ్మెకు

జమ్ము, సెప్టెంబరు 5

రక్షణశాఖ ఉద్యోగులు సెప్టెంబరు 19 తేదీన జరుపదలచుకున్న నిరసన సమ్మెకు, కశ్మీర్, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్‌లలో మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసు ఉద్యోగులు యూనియన్లు ఆమోదించాయి.

పేకమిషన్ ప్రతిపాదన మోసపూరితం

విజయవాడలో తంతి - తపాలా ఉద్యోగుల నాయకుల ఖండన

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, సెప్టెంబరు 5

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు శివ పేకమిషన్‌ను నియమించాలని ఐ. ఎన్. టి. యు. సి వర్గాలు చేస్తున్న ప్రతిపాదనకు ఉద్యోగులు ఎవరూ మోసపోవలదని, పేకమిషన్‌కు అంగీకరించడమంటే శ్రీ మూర్జీ వేతనస్థంభన ప్రతిపాదనకు పరోక్షంగా అంగీకరించడమేనని నిన్న సాయంత్రం యిక్కడ తంతి-తపాలా ఉద్యోగుల సంఘాల నాయకులు హెచ్చరించారు.

వట్టిణ తంతితపాలా ఉద్యోగుల సమన్వయ సంఘ ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు సమన్వయ సంఘం అధ్యక్షులు శ్రీ పరిమూర్తి అధ్యక్షత వహించారు.

తంతితపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య నాయకులు శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయులు ఈ సభలో ప్రసంగిస్తూ కనీస వేతనం, జీవనవ్యయసూచికితో కలుపు భత్యాన్ని జరపర్చటం, వేతనంతో కలుపు భత్యాన్ని కలిపివేయాలనే సమస్యలపై గత కొ యేండ్లుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్నామని, అయితే ఈ డిమాండ్ల పట్టించుకుని చేతుల్లోనున్న ఈ ప్రభుత్వం ఆర్థిక విధానాలలో మార్పులు తీసుకువస్తే దానికి తయారుగాలేదని చెప్పాడు.

విజయవాడ వట్టిణ తంతి - తపాలా ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది.

కలరా కోరి ఒక వ్యక్తి మృతి

అంగాపేట, సెప్టెంబరు 5

తూర్పు గోదావరిజిల్లా అంగాపేటలో కలరావ్యాధి పోకిన వరిలంగా సంభవించి పేటలో ఒకవ్యక్తి మరణించాడు. ప్రజలను హెచ్చరిస్తూ, వ్యాధినిరోధకం సహకరించ వలసిందిగా పంచాయితీ పాలకవర్గం దాటింపు చేయాలని, ఇక్కడి కొనసాగే అధికారి కర్తవ్య నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్నట్లు తెలుస్తోంది. (సి. పి.)

EDUCATIONAL

Account Test, Andhra Pradesh for Executive Officers, Subordinate officers, Parts: I, II, P.W.D. Headmasters & Deputy Inspectors' Tests & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years Questions / Answers & Summaries also available for above Tests. Apply to. ACCOUNT TEST INSTITUTE, MADRAS-8

40 వేల పంపు సెట్లకు విద్యుత్ కనెక్షన్లు

విద్యుత్ బోర్డుకు శ్రీబ్రహ్మానందరెడ్డి ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 5

ఈ సంవత్సరంలో 1059 గ్రామాలకు విద్యుత్ సరఫరానూ, 40 వేల పంపు సెట్లకు కనెక్షన్లను ఇవ్వవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర విద్యుత్ బోర్డును ఆదేశించారు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) వార్షిక సమీక్షకు నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి పై ఆదేశాన్ని ఇచ్చారు.

రాష్ట్రంలోని వనరులను పూర్తిగా వినియోగించుకోవలసిన ప్రాధాన్యతను ఆయన పక్కాబెట్టారు. విద్యుత్ జనరేషన్ పద్ధతులలో నష్టాలను తగ్గించుటకు కృషి, ఇతరులను వసూలు చేయుటలోనూ వ్యక్తిగత ఆసక్తిని చూపవలసిందిగా ఆయన సూచించారు పెండెంటులను పలహా యిచ్చారు.

గ్రామీణ విద్యుదీకరణను సంబంధించిన పథకాలను విద్యుత్ శక్తి బోర్డు ముందుగానే తయారు చేస్తుందని ఆయన చెప్పారు.

విద్యుత్ శక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ సి. నరసింహం మాట్లాడుతూ నిర్వహణలో స్థిరత్వం తగ్గుదలను ప్రస్తావించారు. అఖిల భారత సగటు శక్తులకన్నా తక్కువగా వున్నదని చెప్పారు. వ్యవసాయ అవసరాలకు ఇచ్చిన 24 వేల సర్వీసులతో కలిసి మొత్తం లక్ష ఐదు వేల సర్వీసులు ఇవ్వబడినట్లు తెలిపారు.

రవీంద్ర భారతిలో అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నిర్వహించిన ఆంతర్ బ్యాంకు లయం నాటకా పోటీలలో 7 నాటికలు ప్రదర్శనాయి. రెండు రెండు ఆరుకు ప్రథమ బహుమతి లభించింది.

డాక్టర్లులేని 71 ప్రభుత్వ ఆస్పత్రులు

మైసూరు శాసనసభలో ఆరోగ్యశాఖా మంత్రి వెల్లడి

బెంగుళూరు, సెప్టెంబరు 5.

మైసూరు రాష్ట్రంలో 71 ప్రభుత్వ ఆస్పత్రులలో డాక్టర్లు లేరని, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రామకృష్ణా నేడు రాష్ట్ర శాసన సభలో తెలియచేశారు. ప్రస్తుతం ఆస్పత్రులలో 140 డాక్టర్ ఉద్యోగాలుఖాళీగావున్నాయి. యీ సంవత్సరంలోనికి ప్రభుత్వం ఆస్పత్రులలో డాక్టర్లను నియమిస్తుందని ఆయన తెలియచేశారు.

653 మంది డాక్టర్లు 1967-68 సంవత్సరంలో ప్రభుత్వ ఆస్పత్రులలో ఉద్యోగం చేస్తున్నారు. ఎథిక్ సర్వీసు కమిషన్ నియమించిన కొంతమంది డాక్టర్లు నిర్బంధ హౌస్‌సర్జన్‌ను పూర్తిచేయకుండా వారి ఉద్యోగాలనియమించబడుతున్నారు లేదని శ్రీ రామకృష్ణా అన్నారు. ఆగస్టు 1వ తేదీనుండి హౌస్ సర్జన్లకు ఇచ్చే స్టైపండ్‌ను 100 రూపాయల నుండి 150 రూపాయలకు పెంచుతూ మంత్రి తెలియచేశారు.

రుణాల సంఘం సెట్లకు విద్యుత్ కనెక్షన్లు

విద్యుత్ బోర్డుకు శ్రీబ్రహ్మానందరెడ్డి ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 5

ఈ సంవత్సరంలో 1059 గ్రామాలకు విద్యుత్ సరఫరానూ, 40 వేల పంపు సెట్లకు కనెక్షన్లను ఇవ్వవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర విద్యుత్ బోర్డును ఆదేశించారు.

ప్రతిపాదనలు విస్తృతమైన జరగలేదు.

హైదరాబాద్ సరూర్‌నగర్ లింగోజిగూడ హరిజన యువసంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది.

* * *

హైదరాబాద్ నాంపల్లిలో 'లవ' అనే కొత్త పత్రికను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశ

అర్జునసింగ్ అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

కెనడా, సంయుక్త రాష్ట్రాల పర్యటనలో అణ్వస్త్రాలపై ఏ మారిక నిబంధనలు విధించి ఎయిర్‌లిఫ్ట్ అర్జునసింగ్ ఆ రెండు దేశాలను సంప్రతిస్తారు. ఆయన రేపు బయలుదేరుతారు.

భీమునిపట్నం, కళింగపట్నాల్లో చేపల ఓడరేవులు

విశాఖపట్నం, సెప్టెంబరు 2

ఇప్పటికే కేటాయించిన 35 లక్షలు పోను 40 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం యిచ్చినట్లయితే వచ్చే జూలై నాటికి పూర్తి చేయగలుతుందనుకూడా ఆయన చెప్పారు.

హైదరాబాదు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను మోసం చేశారన్న నేరంపై ముగ్గురు నిరుద్యోగ యువకులపై విశాఖపట్నం కోర్టులో విచారణ ప్రారంభమైంది

డేవిస్ కప్ తూర్పు మండలం

భారత్ జపాన్‌ల మధ్య ఫైనల్స్

సెప్టెంబరు 21 నుండి

టోక్యో, సెప్టెంబరు 5

సెప్టెంబరు 21 నుండి 23 వరకు టోక్యోలో డేవిస్‌కప్ తూర్పు మండల టెన్నిస్ ఫైనల్స్‌పోటీలు భారత జపాన్‌లమధ్య జరుగుతాయని నేడు జపాన్ లాన్‌టెన్నిస్ అసోసియేషన్ ప్రకటించింది.

భారత్‌నుండి వెళ్ళే జట్టులో రామనాథన్ కృష్ణన్, ప్రేమ్‌జిత్‌లాల్, గౌరవమిశ్ర, జయదీప్ ముఖర్జీలు ఉంటారు.

అయితే ఈ జట్టు జపాన్ ఎప్పుడు వచ్చేది ఇంకా తెలియలేదు.

తూర్పుమండల డేవిస్ కప్ 'ఏ' జోన్ పోటీలో ఫిలిప్పీన్స్‌ను 4-1 తో ఓడించి జపాన్, 'బీ' మండల పోటీలో సింహళాన్ని ఓడించి భారత్‌లు ఫైనల్ రౌండుకు చేరుకున్నాయి.

జపాన్ ఉత్తర అమెరికా మండలం నుండి 1959 లో తూర్పుమండలానికి వచ్చి దాదాపు భారత జపాన్‌లు ఆడడం ఇది 8 వ సారి.

ఒంగోలు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం

నూతన కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు, సెప్టెంబరు 5

ఒంగోలుపట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 1 వ తేదీన జరిగింది. ఇటీవలనే సోవియట్‌లో జరిగిన ప్రపంచ విద్యార్థియువజనోత్సవాల్లో పాల్గొని వచ్చిన రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. ఎస్. వర్మను పట్టణ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ నెలూరి వెంకటేశ్వర్లు సభికులకు పరిచయం జేశారు.

శ్రీ వర్మ ప్రసంగిస్తూ సోవియట్‌లో హాజరైన విద్యార్థి యువజనుల శాంతిపట్ల ఆకాంక్షను వ్యక్తంచేస్తున్నారని, సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించి, సోషలిస్టు సహకారం ప్రాతిపదికపై శాంతియుత సహజీవనాన్ని సాగించవలసిన అవసరతను గురించి, భారతదేశం లాంటి పెట్టుబడిదారీ వ్యవస్థలో విద్యార్థులు నిరుద్యోగ సమస్యల గురించి వివరించారు. తదనంతరం 1968-69 వ సంవత్సరానికి పట్టణ ఫెడరేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి శ్రీ డి. శంకరయ్య అధ్యక్షత వహించారు.

అధ్యక్షులుగా శ్రీ నెలూరి వెంకటేశ్వర్లును, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు వి. కోటిరెడ్డి, పి. వి. పెరుమాళ్ళు చౌదరి, వి. సత్యనారాయణలను, కార్యదర్శిగా శ్రీ యర్లగడ్డ బసవశంకరరావును, కోశాధికారిగా శ్రీ కాశిమానూరు వెంకటేశ్వర్లును, సహాయ కార్యదర్శులుగా, శ్రీ యు. ఎకోశరావు, శ్రీ పి. హెచ్. రామయ్య, శ్రీ టి. కృష్ణలను ఎన్నుకొన్నారు.

సమ్మెకు సంఘీభావం

హుమాయిడ్ రెగ్యులేషన్‌కు వ్యతిరేకంగా వెంకటేశ్వర పశువిద్యాలయ అనుబంధ కళాశాల విద్యార్థులు కనీసవసరాలను తెలియజేస్తూ స్థానిక విద్యార్థి ఫెడరేషన్ 800 వంతకాలు సేకరించి, 200 మంది విద్యార్థులతో ప్రదర్శనగా వెళ్ళి కమిటీ కార్యదర్శికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది. వారు ఆ పత్రంలోని కోర్కెలను సానుభూతితో పరిశీలించగలమన్నారు. అక్టోబరు మొదటి వారానికి, విద్యార్థుల కోర్కెల పరిష్కారానికి కమిటీ చురుకుగా పనిచేయనిచో, విద్యార్థులంతా పోరాటానికి సంసిద్ధం కావలసిందిగా పట్టణ విద్యార్థి ఫెడరేషన్ పిలుపు యిచ్చింది.

కందుకూరు సభలో శ్రీ వర్మ ప్రసంగం

ఇటీవల సోవియట్‌లో జరిగిన ప్రపంచ విద్యార్థి యువజనోత్సవాల్లో రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వర్మ పాల్గొని తిరిగివచ్చినందుకుగా కందుకూరు విద్యార్థి ఫెడరేషన్ ఒక సభను ఏర్పాటు చేసింది. సభలో శ్రీ వర్మ ప్రసంగిస్తూ, ప్రణాళికా బద్ధమైన ఆర్థిక పురోభివృద్ధితో పారిశ్రామికీకరణతో, వ్యవసాయ సంస్కరణలతో నిరుద్యోగానికి, ఎంత మాత్రం స్థానం లేకుండా సోషలిస్టు యూనియన్, సోషలిస్టు దేశాలు పురోగమించాయని దానికి అదేకాలంలో వున్న పెట్టుబడిదారీ వ్యవస్థే కారణమని ఉద్ఘాటించారు.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ సోషలిస్టు దేశాల సహకారం వల్లనే ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పగలిగామని, ఫెడరేషన్‌ను పటిష్టం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

రాజస్థాన్‌లో మంచినీటికి, పశుగ్రాసానికి ఎద్దడి

జైపూర్, సెప్టెంబరు 5

రాజస్థాన్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ మదన్ రామ్ మాదెర్న నేడు శాసనసభలో మాట్లాడుతూ తీవ్రమైన అనావృష్టి పరిస్థితుల నెదుర్కొంటున్న రాజస్థాన్ రాష్ట్రానికి సహాయం అందించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. పశువులు సంపు మొత్తం 21 కోటి రూపాయలతో ఒక పథకాన్ని తయారు చేసినట్లు వెల్లడించారు.

కేంద్ర ఎడారి అభివృద్ధి సంస్థవారి కృషికి తోడ్పడే యీ పథకాన్ని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని శ్రీ మాదెర్న చెప్పారు.

రాష్ట్రంలోని పందొమ్మిదీ కరువుకు నిలయం కావడంకోసం ముఖ్యమంత్రి ఫెన్సు కమిటీవారిని ఐదేళ్ళపాటు ఏడాదికి ఐదు కోట్ల రూపాయల చొప్పున యివ్వమని విజ్ఞప్తి చేసినట్లు కూడా ఆయన చెప్పారు.

ఊరకేనన్న గొర్రెంబాపు లన్నింటినీ వెంటనే ఉపయోగంలోకి తీసుకురావలసిందిగా ప్రభుత్వోద్యోగులకు ఆజ్ఞ లివ్వబడ్డాయని శ్రీ మాదెర్న చెప్పారు.

ప్రస్తుత కరువుకారణంగా అకలివాపుతో సంభవించిన మరణాలు ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నిస్తుందనీ, కరువుతీవ్రతరమైతే యితర రంగాలకు విద్యుత్ తగ్గించి వ్యవసాయపు బావుల విద్యుత్సరఫరాకు ప్రాధాన్యతనివ్వే విషయం ఆలోచించవలసుందని కూడా ఆయన చెప్పారు.

రాజస్థాన్‌కు చెందిన మేలుజాతి పశువులను దక్షిణ కాశ్మీరుకు తోలుతే పరిసర రాష్ట్రాలకు ఇతర ప్రాంతాలకు చెందిన పశువులకు వాటిని తరలించే ముందు ఆయన అన్నారు.

చేపల దిగుమతి ధర పెంపుదలకు సింహళం తిరస్కృతి

సింహళం, సెప్టెంబర్ 5

వచ్చే సంవత్సరంలో సప్లయి చేయబడే మంచుచేపలపై ధరను పెంచివేయడమే సింహళం మత్స్య అభివృద్ధి సంస్థ తిరస్కరించింది.

ప్రస్తుత ధరపై 10 శాతం పెంచవలసిందిగా భారతదేశ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కల్నల్ వి. వి. దేవ్ కోరినట్లుగా తెలుస్తుంది. భారతదేశం నుండి ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకునే కోల్డ్‌స్టోరేజ్ సంస్థ దాన్ ప్రతిపాదనను తిరస్కరించింది. సింహళం చేసుకునే దిగుమతులలో దాన్ ఎగుమతి చేసే 12 శాతం కనుక భారత్ ప్రతిపాదనను అంగీకరిస్తే ఇతర దేశాలు కూడా ధర పెంపుదలను కోరతాయని, అందువలన ధర పెంచుట వీలుకాదని, ఆ సంస్థ సంతృప్తి పరిచింది. సింహళం నుండి భారత్‌కు రబ్బరు ఎగుమతుల విషయమై తర్కం కొనసాగుతున్నాయి.

కలకత్తా అభివృద్ధికి రు 75 కోట్ల సహాయం

కలకత్తా, సెప్టెంబరు 5

కలకత్తా నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో రు 75 కోట్ల సహాయం చేసేందుకు అంగీకరించిందని, రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర శాసనసభలో తెలియచేశారు. కలకత్తా అభివృద్ధికి తయారు చేసే ప్రణాళికలో రోడ్లు మరమ్మత్తులు నీటి సరఫరా డ్రైనేజీల అభివృద్ధికి కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలియచేశారు.

ముర్షిదాబాద్ జిల్లాలో వరద నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తున్నది.

వరద నివారణ పథకంతోపాటు రు. 2 కోట్ల వ్యయంతో ముర్షిదాబాద్ జిల్లాలోని రుద్రపేనీ డ్రైనేజి పథకం కూడా చేపట్ట బడుతుందని శ్రీ ధర్మవీర తెలియచేశారు.

అఖిల భారతీయ స్వర్ణకారుల సంఘ జాతీయ సమావేశం

వారణాసిలో డిసెంబరు 27 నుండి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

మూడవ అఖిల భారతీయ స్వర్ణకార సంఘ జాతీయ సమావేశం డిసెంబరు 27 నుండి 31 వరకు వారణాసిలో ఏర్పాటు చేయబడుతుందని, సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అమీర్ దాస్ నేడు ప్రకటించారు.

ఆ సమావేశానికి 500 మందికి పైగా దేశం లోని అన్ని ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరౌతారని, బంగారం కరువు ధరలకు వ్యతిరేకంగా పోరాటానికి తమ సంస్థ కార్యక్రమాలు రూపొందించుకోవలసి వస్తుందని, ఆ సమావేశాలు నిర్ణయిస్తాయని, ఆయన తెలిపారు. ఆభరణాల్ని నిర్మించడం కేవలం కళాత్మకమైన పని మాత్రమే కాదని ఆయన అన్నారు.

పంజాబ్‌లో ఉపాధ్యాయ దినోత్సవ బహిష్కరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

హర్యానా, పంజాబ్‌లలోని అనేక కేంద్రాల్లో తమ్మవ జీతాలు, యితర ఇబ్బందులకు నిరసనగా గురువారంనాడు ఉపాధ్యాయులు దినోత్సవంలో ఉపాధ్యాయులు పాల్గొనవలేదు.

స్థానిక కళాశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు దినోత్సవంలో పాల్గొనలేదని తెలియవచ్చింది.

పానిపట్ కళాశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రైవేటు ఉపాధ్యాయుల ఉద్యోగభద్రతకు, జీతాలకొరకు, తమకర్తవ్యాలను వెల్లడిస్తూ ఒకప్రదర్శన చేశారు.

పంజాబ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటు ఉపాధ్యాయులు స్థానిక కళాశాలలో ప్రదర్శనలు చేయడమే ఉపాధ్యాయుల దినోత్సవాల్లో పాల్గొనకపోవడానికి తెలియచేశారు.

క్రొత్తరకాలకు చూచేవారు ఎంచు తుంటారు గోల్డిప్

ఈ బోరు చూడండి. డిజైన్‌లోనే వుంది ఓ ప్రత్యేకత. అన్ని తెల్పిన యువకుడు, స్టైలు బాగుండాలనేవారు, మంచి పదుపాయంగా వుండి, దర్జాగా దకదకా నడవాలనే యువకులకు తగినది.

నగిషీ చెక్కిన మంచి నాణ్యమైన చర్మంతో చేసిన యీ గోల్డిప్ షేపర్ డిజైన్‌లో తిరుగులేనిది. నడుస్తుంటే శేలిగ్గా, మృదువుగావుండి పట్టు బాగా దొరుకుతుంది. రైట్ ఇంజక్షన్ పద్ధతిని అమర్చిన సోల్, గ్యారంటీగా మన్నుతుంది. మా ఇంజనీరింగులో అధునాతన కీలిని చేసిన సోల్. మీకు దగ్గర్లోవున్న బాటా స్టోరుకు వెళ్ళి నేనే ఓ జత బోరు తొడిగి చూడండి. అన్ని విధాలా మీకు మందరుగు పేస్తున్నారన్నమాట.

కాజువల్ 28.95



6 నెలలు గ్యారంటీ

Bata goldip DIP

రెగ్బీ 28.95

నవరం

యస్.వి.యస్. ఫిల్మ్స్

కవిసోచ్చిన అధ్వర్యం

నిర్మాత: యం. జగన్నాథరావు

దర్శకత్వం: కె. విశ్వనాథ్ B.Com.,

విడుదల!!
ఆంధ్ర: జ్యోతి
వైజాగ్: ఉషా
నిడదవోలు: నటరాజ
మైసూర్: శివశంకర



విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్ కొత్త సత్యనారాయణగారు ప్రధాన సంపాదకులు: వేమూరపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ-4.